మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 17.04.2026 | సంపుటి : 01 | సంచిక : 101 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 17.04.2026 | Volume : 01 | Issue :101 | Pages : 12 | Cost : 2/- |

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

● ఇందులో ఎలాంటి రాజకీయం లేదు ● 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు ● వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత ● చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం ● ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు ● ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది ● దీనిని విస్మరించే వారిని మహిళలలు క్షమించరు ● ఉత్తరాది, దక్షిణ్నాది అంటూ విభజన తేవద్దు ● డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు ● మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 :** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు మిగతా2లో...

# మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

● బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం

● ప్రమాదంలో 8మంది మృతి..పలువురికి గాయాలు

● మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



**కర్నూలు,ఏప్రిల్ 16 :** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం-రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే మిగతా2లో...

# దేశవ్యాప్తంగా మండుటెండలు

- అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 ):** దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగా లంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిగతా2లో...

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

● ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి

● ఇప్పడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్

● అమెరికా పెట్టుబడిదారులకు తెలయి చేయండి

● అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమ య్యారు. యంగ్ ఇండియా స్కిల్ మిగతా2లో...

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

# హైకోర్టు నోటీసులు

- మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశం.. విచారణ జూన్ 6కు వాయిదా



**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన కేసులో ఫిరాయింపుదారులుగా చెబు తున్న వాళ్లకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఫిరాయింపుదారులు కాదంటూ స్పీకర్ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలంటూ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మిగతా2లో...

# డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

- ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు






# తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

ఎపిలో 25 నుంచి 38కి పెరుగుదల

డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి

దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 :** డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై మిగతా2లో...

# మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు

మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్




**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ –పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. మిగతా2లో...



# రాజ్యసభ సభ్యులుగా సింఘ్వీ, వేం ప్రమాణం

**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి గురువారం పార్లమెంట్ భవనంలో రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల గురించి వాణి వినిపిస్తానని చెప్పారు. నరేందర్‌రెడ్డికి మంత్రులు సీతక్క, శ్రీహరి అభినందనలు తెలిపారు.

# తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

వెంటనే క్షమాపణలు చెప్పాల్సిందే

దీనిపై బిజెపి ఎంపిలు నోరు మెదపరా

జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు



**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా–పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి మిగతా2లో...

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

# డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 16** కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచం దర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చా ట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తు న్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి స్జబెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు స్జబెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిదని రామచందర్ రావు అన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ఫైనాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. 'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, రాబోయే రోజుల్లో ఆ దిశగా అడుగులు వేస్తాం. అమెరికా,తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు చొరవ చూపుతాం' అని స్టేట్ డిపార్ట్ మెంట్ మినిస్టర్ కౌన్సిలర్ పాల్ నరైన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ ఫ్రాంక్ ఒకటా(నేవీ), రెనో బామ్‌ఫోర్డ్(డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ జాన్ కయాంగ్యాంగ్(ఆర్మీ), రెబెక్కా కింగ్(డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ మైఖేల్ కూబ్(ఎయిర్ నేషనల్ గార్డ్), జోస్ సలాస్(డిఫెన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఏజెన్సీ), టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో

# మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్తంగా మండుటెండలు

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పు లు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దుస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి. నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహారాపదార్థాలను అతడికి తినిపించండి' అని సూచించింది. ఏప్రిల్ 20వ తేదీ వరకు తెలంగాణ, రాయలసీమ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వా డా, ఉత్తర కర్ణాటక, మధ్య ప్రదేశ్, విదర్భ, ఒడిశా, జార్ఖండ్, వెస్ట్ రాజస్థాన్‌లలో అత్యంత తీవ్రంగా వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో వేడి, పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది.

# తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులో తెలిపింది. ఆ తర్వాత కౌంటర్లు దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశిం చింది. విచారణను జూన్ 6వ తేదీకి వాయిదా వేసింది. బీఆర్ఎస్ తరపున ఎంపికై కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం కడియం, శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి, యాదయ్య, కృష్ణమోహన్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, ఎ.గాంధీ, తెల్లం వెంకటరావు, సంజరుకుమార్, గూడెం మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేసేందుకు స్పీకర్ నిరాకరిస్తూ తీర్పు చెప్పారు. ఈ తీర్పులను సవాలు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జి.జగదీశ్‌రెడ్డి, కె.పి.వివేకానంద, కె.సంజరు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీహెచ్.ప్రభాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్లు వేశారు. వీటిని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్ గురువారం విచారించింది.

# మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేక పోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని , లేకుంటే తేజస్వి సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందన్నారు.

# తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

(మొదటి పేజీ తరువాయి)

పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. ఆరు దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహోద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా సరే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలపై కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా మీ పార్టీ ఎంపీ మాట్లాడుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. వెంటనే తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే, ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు.

# బాన్సువాడలో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం --ఏరైవ్ -ఏ లైవ్

## "అవగాహన రహదారి భద్రత అవగాహన - రవాణా శాఖ, కామారెడ్డి.

**ప్రజావాణి ఏప్రిల్:16** కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాన్సువాడలో రవాణా శాఖ ఆధ్వర్యంలో " ఏ లైవ్ ఏ రైవ్ " (సురక్షితంగా చేరుకోండి) ఇతివృత్తంతో డ్రైవర్లు మరియు సాధారణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డి సి హెచ్ ఎస్ ) విజయభాస్కర్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి . విద్య, జిల్లా డీఎంహెచ్వో అధికారి (డి ఎస్ ఐ ఓ ) రోహిత్, సహాయక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు (ఏ ఎం బి ఐ) లు మధుకర్ , కృష్ణ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ . విజయభాస్కర్ మాట్లాడుతూ, వయసుతో వచ్చే కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డి ఐ ఓ. రోహిత్ ప్రధమ చికిత్స మరియు సిపిఆర్ (సి ఆర్ పి ) విధానాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సహాయం అందించడం ప్రాణాలను



కాపాడగలదని తెలిపారు. జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ మాట్లాడుతూ, డ్రైవర్ల ఆరోగ్యం రహదారి భద్రతలో కీలక పాత్ర



పోషిస్తుందని, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మరియు వైద్య శాఖ సిబ్బంది పాల్గొనగా, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు మరియు ప్రజలు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

# రామగుండంలో ఫుట్‌పాత్‌లపై అక్రమాల తొలగింపు






**ప్రజావాణి// గోదావరిఖని** రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మేదర్బస్తీ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లపై జరుగుతున్న అక్రమాలను ట్రాఫిక్ సిబ్బంది తొలగించారు. రోడ్లపై పార్కింగ్ మరియు వ్యాపార కార్యకలాపాల వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వస్తువులను స్వాధీనం చేసుకొని, వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు రహదారులపై నియమాలు పాటిస్తూ సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

- అరైవ్ అలైవ్" ప్రోగ్రామ్
- ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 16:**పెద్దపల్లి పట్టణంలో ప్రజా భద్రత మరియు ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించేందుకు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా "అరైవ్ అలైవ్" (ఎరివే అలివేలు ) కార్యక్రమాన్ని నిర్వహించారు సంబంధిత అధికారులు అదేనుసారం ఉదయం 10.30 గంటలకు పెద్దపల్లి బస్టాండ్ జంక్షన్ వద్ద సీఐ ప్రవీణ్ ఎస్ ఐ లక్ష్మణరావు మాట్లాడుతూ . ఈ సందర్భంగా పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, ప్రయాణికుల రక్షణ వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు అలాగే ఆటోలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల స్థితిగతులు తదితర అంశాలపై తనిఖీలు నిర్వహించబడతాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల



ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగింది ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ఆటో డ్రైవర్లకు సూచనలు పై . డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ప్రయాణికుల భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఆటో ట్రాలీ డి సి ఎం ఎం కారు ఓనర్స్ డ్రైవర్స్




అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని స్థానిక మీడియా ప్రతినిధులు విస్తృతంగా కవర్ చేయాలని సంబంధిత అధికారులు పాత్రికేయ మిత్రులకు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమిష్టి కృషి అవసరం

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 16:**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంబీ గార్డెన్స్‌లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా పాలన పేరిట పాలన కొనసాగుతోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సూచనల ఆధారంగా పాలనను మరింత మెరుగుపరచడానికి "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" పేరుతో 99 రోజుల కార్యక్రమం



నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ వార్డుల్లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, తీవ్రవాద దాడులు లేదా ఘోర వ్యాధుల కంటే ప్రమాదాల వల్లే మరణాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రభుత్వం "అరైవ్-అలైవ్" కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ఓవర్ స్పీడ్ నియంత్రణ,



హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం వంటి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే "రాహ్ వీర్" పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి గోమాతలకు గ్రాసం పంపిణీ.

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 16:** శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్నటువంటి గోమాతలకు ఒక ట్రాక్టర్ గడ్డిని అందజేశారు గడ్డి దాత కొలిపాక కృష్ణ ధర్మపత్ని రేణుక మరియు శ్రీజ శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు ఒకట్రాక్టర్ గడ్డినిసొంత ఖర్చులతో అందజేశారు ఈ కార్యక్రమంలో గరిడేపల్లిగ్రామ పురోహితులు కొంపెల్లి కృష్ణయ్య పుట్ట బక్కయ్య మేకపోతుల పురుషోత్తం మరియు భక్తులు పాల్గొన్నారు ఇంకా ఎవరైనా భక్తులు గడ్డి అందజేయాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు తెలుపగలరు 9966773352



# క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత ::







**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 16** గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి యందు నిక్షయి శిబిర్ (టిబి)క్యాంపుకార్యక్రమాన్ని మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య ఈ యొక్క శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ నిక్షయ్ శిబిర్ ప్రచారం అనేది భారతదేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయటానికి నిర్వహించే 100 రోజుల కార్యక్రమం అన్నారు ఈ కార్యక్రమం ద్వారా సామూహికంగా క్షయ నిర్ధారణ కొరకు స్ఫూటం పరీక్షలు మరియు ఎక్సరే పరీక్ష సైట్ టీవీ ఇంజక్షన్ వేయడం జరుగుతుంది ఈ యొక్కసైట్ టీవీ ఇంజక్షన్ ద్వారా వ్యక్తికి బ్యాక్టీరియా ఉన్నదా లేదా నిర్ధారించడం జరుగుతున్నది X Ray పాజిటివ్ ఉంటే టిబి మందులు మా యొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితముగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు డాక్టర్ సంతోష్ సుష్మ అశోక సిహెచ్ఓ తీగల నరసింహ సూపర్వైజర్ అంజయ్య గౌడ్ వెంకటరమణ స్టాఫ్ నర్స్ యశోద ఏఎన్ఎం కవిత అంజలి ఆశ వర్కర్స్ ఉమా కోటేశ్వరి అంజమ్మ సైదమ్మ ఉపేంద్రతదితరులు పాల్గొన్నారుల

# క్షేమంగా మీ గమ్యస్థానానికి చేరండి....!

- రాయికల్ ఎస్సై సుదీర్ రావు

**రాయికల్: ఏప్రిల్ 16 (ప్రజావాణి) :**ప్రజలు,ఆటో డ్రైవర్లు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి క్షేమంగా గమ్యస్థానానికి చేరాలని ఎస్సై సుదీర్ రావు అన్నారు. గురువారం రాయికల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువత,ఆటో డ్రైవర్, ప్రజాప్రతినిధులకు "అరైవ్ ఎ లైవ్" రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్,వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,



తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియోగించాలని సూచించారు. పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని పోలీసులు పిలుపునిచ్చారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,తహశీల్దార్ నాగార్జున,ఎంపీడీవో బింగి చిరంజీవి,కౌన్సిలర్ రాకేష్,నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,మచ్చ శేఖర్,బాపురపు రాజీవ్,సాయి, ఏఎస్సై సైఫోద్దీన్,పోలీస్ సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ గడ్డిపల్లి నందు పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 16 :**గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్. సుగంధి అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, పిల్లలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి మన ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు మరియు చిరుధాన్యాలకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వాలని తెలియజేశారు. మరియు పెరటి తోటల యొక్క ప్రాముఖ్యతను తెలియసేసి మన ఇండ్లలో కూరగాయలను పెంచుకుని ఉపయోగించటం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని ఖర్చును కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. మనకు కావలసిన సూక్ష్మ పోషకాలు, విటమిన్స్, మినరల్స్ కురగాయలలో ఎక్కువగా ఉంటాయని కూరగాయలను ఇంట్లో పెంచుకుని తినటం ద్వారా వాటి లోపాలను తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భాషీర, అనిత మరియు 25 మంది గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి హాస్టల్‌లో విద్యార్థిని మృతి..

- ప్రభుత్వంపై బిఆర్ఎస్వి ఫైర్.
- హాస్టళ్లను నిర్లక్ష్యం చేసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.
- కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్యార్థులకి రక్షణ లేదు.
- బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.
- రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం : కంచర్ల రవి గౌడ్.

**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి బీసీ బాలికల హాస్టల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న శ్రావణి అనే విద్యార్థిని మృతి ఘటనపై బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్




తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇది సాధారణ ఘటన కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యతో సమానమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, హాస్టళ్లు, గురుకులాలు, వసతి గృహాలు నిర్వీర్యమవుతున్నాయని ఆరోపించారు. గత 25 నెలల్లో 140 మందికి పైగా విద్యార్థులు మృతి చెందడం ప్రభుత్వ వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా సమీక్షా సమావేశం నిర్వహించకపోవడం దారుణమని విమర్శించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ గురుకుల, హాస్టల్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఇప్పుడు అదే వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం పాడుచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలు ఆశలతో తమ పిల్లలను హాస్టళ్లకు పంపిస్తే, శవాలుగా తిరిగి వస్తున్న పరిస్థితి రాష్ట్రానికి మచ్చ అని అన్నారు. శ్రావణి మృతి ఘటనపై వెంటనే ఉన్నతస్థాయి న్యాయ విచారణ జరిపి అసలు బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టళ్లలో భద్రత, వైద్యం, ఆహారం, పర్యవేక్షణపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేదంటే టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అరెల్లి వినయ్ కుమార్, సాదు శేఖర్, ఎండి సమీర్, హరీష్, రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ గాయని మంగ్లీ పై అసత్య ఆరోపణలు తీవ్రంగాఖండిస్తున్న -తెలంగాణ గిరిజన శక్తి నగర్ అధ్యక్షులు గుగులోతుఅంజినాయక్.

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 16:**ప్రముఖ గాయని మంగలి పై సంబంధంలేని కేసులలో ఇరికించడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఆమె పరువు ప్రతిష్టలలోను భంగపరిచేటువంటి కుట్రని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆమె ఎక్కువ ప్రజలను అధిక వడ్డీ ఆశ చూపిస్తూ కోట్లాది రూపాయలు వసూలు చేసిన సూత్రధారులైన రమావత్ మధు, హేమ కాంత్ రెడ్డి పాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులను న్యాయం చేయలని కోరడం జరిగింది. ఒక మారుమూల తండా నుంచి అంతర్జాతీయ స్థాయికి పేరు ప్రాముఖ్యతలు పొందిన మంగలి పై ఓర్వలేక నిరాదనమైన ఆరోపణలు చేస్తున్నారని, ఇలా చేయడం సిగ్గుచేటని ఇలాంటి వెంటనే మానుకోవాలని తెలియజేయడం జరిగింది బాధితుల పక్షాన పోరాటానికి వారి ఈ న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటామని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వారిని శిక్షించాలని గిరిజన శక్తి తరఫున వారు డిమాండ్ చేస్తున్నారు



ప్రజావాణి తెలుగు డైలీ



## బాధిత కుటుంబానికి పరామర్శ

- నివాళులర్పించిన సిపిఎం పార్టీ నాయకులు



**ముదిగొండ ఏప్రిల్ 16 )ప్రజావాణి** :ముదిగొండ మండల పరిధిలో ని అమ్మపేట గ్రామ సిపిఐ(ఎం) పార్టీ సానుభూతిపరుడు కోయ శ్రీనివాసరావు ఏప్రిల్ 4వ తారీఖున మృతి చెందారు. ఆయన దశ దిశ కార్యక్రమానికి సిపిఎం పార్టీ,బిఆర్ఎస్ పార్టీల రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, మడిపల్లి గోపాలరావు,ముదిగొండ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, సిఐటియు మండల కార్యదర్శి కళ్యాణ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య గ్రామ కార్యదర్శి వడ్డెల్లి కిరణ్, కోయ రామ్ కిషోర్ ,సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నంబూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఊటుకూరి గోపయ్య, ,యాలాద్రి, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఐ ఆధ్వర్యంలో బుద్ధుని ప్రవచనాలు

- బి.ఎస్.ఐ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్



**రాయికల్ ;ఏప్రిల్ 16(ప్రజావాణి):**జగిత్యాల జిల్లా బి.ఎస్.ఐ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి బౌద్ధ ధమ్మ పదం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బి.ఎస్.ఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. బుద్ధుని బోధనలు కరుణ -మైత్రి - శీలం సంఘం పేరుతో వచ్చే నెల 2వ తేదీ నుండి 7 తేదీ వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో బౌద్ధ ధమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజకు బుద్ధుని ప్రవచనాలు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ బౌద్ధచారులు బంతే సత్య బోధి (బుద్ధ గయా) వారిచే ప్రవచనాలు ఉంటాయని, చివరి రోజు అనగా 07-05-2026 రోజున ఉదయం 10-00 గంటలకు బహిరంగ సభ ఉంటుందని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ బౌద్ధ ధమ్మ ప్రచారకులు భారతీయ బౌద్ధ సభ బొంబాయి (మహారాష్ట్ర కార్యదర్శి) చంద్రబోధి పాటిల్,బోపాల్ రాష్ట్ర బి.ఎస్.ఐ అధ్యక్షులు మాన్య కాన్షిరాం సన్నిహితులలో ఒక్కరు,బంతే ఉజ్వల్ కుమార్ (బీహార్ రాష్ట్రశీ)గారిచే ప్రవచనాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఐ జిల్లా కార్యదర్శి మెట్టు దాస్ బి.ఎస్.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి లో గ్రాడ్యుయేషన్ వేడుకలు



**రాయికల్, ఏప్రిల్ 16 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో యూకేజీ విద్యార్థులకు గురువారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తమ విద్యా ప్రయాణంలో మొదటి మెట్టును విజయవంతంగా పూర్తి చేసి,ఈ వేడుక ద్వారా కొత్త దశలోకి అడుగుపెట్టారు.ఈ కార్యక్రమంలో పిల్లలు పాటలు, శ్లోకాలు, నృత్యాలతో తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలను అభినందించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ "పిల్లల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలని, వారు మంచి విద్యతో పాటు మంచి విలువలను కూడా అలవరచుకోవాలి" అని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి వారి కృషిని గుర్తించారు.ఈ వేడుక ప్రతి ఒక్కరికీ మరచిపోలేని అనుభూతిని అందించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం



**రాయికల్; ఏప్రిల్ 16 (ప్రజావాణి):**రాయికల్ మండల కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్లో గురువారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి బి.గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యాచరణ, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.నాగార్జున,ఎంపీడీవో బింగి చిరంజీవి,ఎంపీవో సుష్మా,జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,వ్యవసాయాధికారి ముక్తేశ్వర్,మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు,ఐకేపీ ఏపీఎం నరహరి,ఐసీడీఎస్ అధికారులు,ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు, స్వశక్తి సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ

- అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు లను అభినందించిన ప్రిన్సిపల్ వెంకట మోహన్






**పలాస ప్రజావాణి ప్రతినిధి బీ**శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం పూండి గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలో ప్రతిభ కనబర్చారని కళాశాల ప్రిన్సిపాల్ బి వెంకటమోహన్ అన్నారు.గురువారం గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల కు అభినందన లు తెలియజేసారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సర బైపీసీ లో తులసి 858,ప్రధమ సంవత్సర లో హెచ్ఈసి లో భవాని 467,మొదటి సీఈసి లో ప్రశాంతి 415,ద్వితీయ సీఈసి లో హారిక 761,ద్వితీయ హెచ్ ఈసి లో 750 మార్కులు,ప్రధమ బైపీసీ లో జ్యోత్స్న 351 సాధించారాని అన్నారు.ప్రధమ, ద్వితీయ సంవత్సర ఉత్తీర్ణత 25శాతం వచ్చిందని అన్నారు. పరీక్ష లు ఫెయిల్ అయినవారికి, బెట్టర్మెంట్ రాసినవాయికి కళాశాల లో తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులు కళాశాల కు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని, అలాగే పరీక్ష ఫీజు లు కూడా తీసుకుంటున్నామని అన్నారు. ఆయనతో పాటు కళాశాల అధ్యాపకులు కేశవరవు తదితరులు పాల్గున్నారు.

## జగిత్యాల జనగర్జనను జయప్రదం చేయాలి

- మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్

**రాయికల్: ఏప్రిల్ 16 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20న నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల జనగర్జనను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో బిఆర్ఎస్ ముఖ్య నేతలు,జీవన్ రెడ్డి అభిమానులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని దిశా నిర్దేశం చేశారు.లక్ష మందితో జరగబోయే ఈ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో పార్టీని జగిత్యాల నుండే జైత్రయాత్రను ప్రారంభించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు



.రాయికల్ పట్టణంలో 12 వార్డుల్లో ఇన్చార్జీలను ఏర్పాటుచేసి జన సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్లోకి చేరిక, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, కేసీఆర్ సమక్షంలో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిగేటి అనిల్,తురగ శ్రీధర్ రెడ్డి,మ్యాకల రమేష్,కొయ్యడి మహిపాల్,రాకేష్ నాయక్, మారంపెల్లి సాయికుమార్,మహేందర్,దాసరి గంగాధర్, ఏనుగందుల లింగం గౌడ్,బత్తిని భూమయ్య, షాకీర్,మొభిన్, శ్రీకాంత్,దిలీప్,కడకుంట్ల నరేష్,బొంగుని భూమా గౌడ్,కట్ల నర్సయ్య, రామచంద్రం, విక్రమ్,వంశీ,తిరుపతి,రమేష్,నరేష్, షంషిర్,నవీన్, భూమయ్య, గణేష్,రమణ,రాజారెడ్డి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సినారె కళామందిరంలో ప్రజా పాలన సభ

- ప్రభుత్వ హామీల అమలుపై చైర్పర్సన్ ప్రశ్నలు.
- పథకాలు కాగితాలకే పరిమితమైతున్నాయంటూ విమర్శలు.
- దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలి.
- శానిటేషన్కు ప్రత్యేక నిధులు కేటాయించాలి.
- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ - చక్రపాణి





**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**సినారె కళామందిరంలో మున్సిపాలిటీ స్థాయి ప్రజా పాలన-ప్రగతి నివేదిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో ప్రజలు ఆశించిన సంక్షేమ ఫలాలు అందక నిరాశ చెందుతున్నారని అన్నారు. ప్రజలకు పథకాలను వివరించేందుకు సభలు నిర్వహించడం మంచిదేనని, కానీ అమలు లోపాలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలి...**

గతంలో నిర్వహించిన వార్డు సభల్లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు అధికారుల నుంచి స్వీకరణ రసీదులు ఇవ్వకపోవడం వల్ల ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాల్సి వస్తోందని విమర్శించారు. రసీదు విధానం ఉంటే పారదర్శకత పెరుగుతుందని తెలిపారు.

**శానిటేషన్కు ప్రత్యేక నిధులు కావాలి....**

ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్లు నిర్వహించాలని ప్రభుత్వం సూచించినప్పటికీ, అందుకు తగిన నిధులు ఇవ్వలేదని అన్నారు. అయినప్పటికీ మున్సిపల్ నిధులతో పట్టణంలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

**ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లపై స్పష్టత ఇవ్వాలి...**

ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, శాంతినగర్లోని డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపును త్వరగా పూర్తి చేయాలని కోరారు.

**మహాలక్ష్మి, కళ్యాణలక్ష్మి హామీలపై ప్రశ్నలు..**

మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రకటించిన రూ.2500 ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఎప్పుడు ఇస్తారనే ప్రశ్న ప్రజల్లో ఉందన్నారు.

**ఆసరా పెన్షన్లు పెంచాలి..**

ఆసరా పెన్షన్లు పెంచుతామని చెప్పి ఇప్పటికీ పాత పెన్షన్లనే కొనసాగిస్తున్నారని విమర్శించారు. కొత్త అర్హులకు కూడా పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాలకు ఆర్వో యంత్రాలు, వ్యవసాయ సహకార సంఘాలకు డ్రోన్ యంత్రాలు, వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసి వివిధ శాఖల స్టాళ్లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదిర్ ఫాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, ఏఎంసీ చైర్మన్ వి. స్వరూప తిరుపతి రెడ్డి, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఘన సత్కారం..

- సిపిఎం పార్టీ కూనవరం ఆధ్వర్యంలో అభినందనలు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్. 16** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం టేకుల బోరు జూనియర్ కళాశాలలో బైపీసీ, ఎంపీసీ విభాగాల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను సిపిఎం పార్టీ కూనవరం మండల, జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువాతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ, టేకుల బోరు జూనియర్ కళాశాల నుండి నాలుగు మండలాల్లో టాపర్గా నిలిచిన జక్కుల సౌమ్య బైపీసీ విభాగంలో 960 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను నిలబెట్టారని తెలిపారు.కోతుల గుట్టలో ఉన్న ఏ.పి టి. డబ్ల్యూ.ఆర్ కాలేజీ విద్యార్థిని బండారు వర్షిత 960/1000 మార్కులు సాధించారని అలాగే శ్రీ వర్షిని 880 మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా, ఎంపీసీ విభాగంలో పసుపులేటి ప్రేమ్ చంద్ 451 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు.విద్యార్థుల విజయానికి వారి కృషి, పట్టుదలతో పాటు కుటుంబ సభ్యుల సహకారం, కళాశాల ఉపాధ్యాయుల శ్రమ కీలకమని అన్నారు. సాధారణ కూలీ



కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు ఇంతటి ప్రతిభ కనబరచడం అభినందనీయమని, ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ప్రజలు గుర్తించాలని సూచించారు.విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే వరకు క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యను ప్రోత్సహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారం జయసుధ, తాళ్లూరి శ్రీనివాసరావు, కొండఈశ్వర్లు, తలగాని నాగరాజు, గడ్డిపాటి షణ్ముఖరావు, జెర్మియా, ఆవుల సత్యనారాయణ, రిటైర్డ్ ఆర్మీ ఆశీర్వాదం,





విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 16:**కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా పెద్దపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, అనాధ బాలలు, బాలల అక్రమ రవాణా మరియు బాలలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు. అలాగే మండలంలో బాలల రక్షణ విషయంలో అన్ని శాఖలు



సమన్వయంతో పనిచేసి, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో, ప్రాజెక్ట్ సీడీపీఓ కవిత, సీఐ ప్రదీప్, రూరల్ ఎస్ఐ మల్లేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ నిర్మల, మండల విద్యాధికారి సురేందర్, మండల వైద్యాధికారి మమత,



అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనాథ్, మండలంలోని గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, చైల్డ్ హెల్ప్లైన్ సూపర్వైజర్ రమ, ఔట్రీచ్ వర్కర్ కల్పన, అలాగే క్యాడర్ ఎన్జీవో ప్రతినిధి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్రెడ్డిపల్లిలో మంచినీటి కొరత

- బోరు వేసి ఏడాదైనా మోటార్కు విద్యుత్ లేదు



**మన ప్రజావాణి చౌదేపల్లి, ఏప్రిల్ 16** మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ చౌదేపల్లి పరిధిలోని చిట్రెడ్డిపల్లి యస్సి కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.గ్రామానికి చెందిన పాత చేతిపంపు సమీపంలో ఏడాది క్రితం బోరు త్రవ్వించి, మోటార్ను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ కల్పించకపోవడంతో బోరు ఉపయోగంలోకి రాలేదు. దీంతో గ్రామానికి సరిపడా మంచినీరు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మంచినీటి కొరతను దృష్టిలో ఉంచుకొని గత రెండు మూడు రోజులుగా ఉదయం వేళల్లో పంచాయతీ తరఫున ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయినప్పటికీ ఇది తాత్కాలిక పరిష్కారమేనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ వివరణ:ఈ సమస్యపై మా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ శివయ్య స్పందిస్తూ, "మా నీరు పథకం ద్వారా ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోంది. బోరు మోటార్కు విద్యుత్ కనెక్షన్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే శాశ్వత పరిష్కారం అందిస్తాం" అని తెలిపారు.

# మార్పు కు మార్గదర్శి, సంఘసంస్కర్త కందుకూరి



**రాయికల్:ఏప్రిల్ 16 (ప్రజావాణి):**మార్పు కు మార్గదర్శి, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు గారని, ఆయన సామాజిక సేవా తత్పరత సాటిలేనిదని ఆచార్య పద్మశ్రీ కొలకనూరి ఇనాక్ అన్నారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాష చైతన్య సమితి, సర్వే జనా ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలో స్త్రీలు ఎడుర్కొన్న సామాజిక వివక్షతపై అలుపెరుగని పోరాటం చేసిన సాహితీ సంస్కర్త వీరేశలింగం పంతులు అని కొనియాడారు.జాతీయ సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం గొప్పదనాన్ని భావితరాలకు స్ఫూర్తినివ్వాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. కవులు, రచయితలు,పండితులు, ఉపాధ్యాయులు ఆ దిశగా సామాజిక చైతన్యానికి కృషి చేయాలని కోరారు.తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షులు బడెసాహెబ్ మాట్లాడుతూ తెలుగు భాష వికాసానికి, నేటి తరం పిల్లల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించడంలో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ సభ్యులు విశేషంగా శ్రమిస్తున్నారని అన్నారు.అనంతరం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)కు చెందిన తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ కు కందుకూరి వీరేశలింగం పంతులు స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారాన్ని అందజేశారు.ఆయనతోపాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల్లో కృషి చేస్తున్న ఇరవైమంది ప్రముఖులకు కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారాలను, మెమెంటోలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎయిర్ మార్షల్ బి. చంద్రశేఖర్, దూరదర్శన్ యాంకర్ పురాణం విజయదుర్గ, కుసుమ ధర్మాన్నపీఠం చైర్ పర్సన్ రాధా కుసుమ, పాలడుగు సరోజినీ దేవి, మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ (రిటైర్) ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞ శర్మ, వివిధ జిల్లాలకు చెందిన సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్



**ప్రజావాణి శాయంపేట :**మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి అని తహరాపూర్ గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన అన్నారు , ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క పేద కుటుంబం ఈ పనులను సద్వినియోగం చేసుకోని, కుటుంబానికి భద్రత నిలవాలి, అని ప్రజల సహకారం తో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా రాజకీయ పక్షపాతానికి తావు లేకుండా పనులను చేపట్టాలని కోరారు, ఈ పనిని ప్రజలు అడిగిన వారం రోజుల లోపు వాళ్లకు పనిని కల్పించాలి అని ఫీల్డ్ అసిస్టెంట్ కు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి అజయ్, చలి వాగు ప్రాజెక్ట్ డైరెక్టర్ కుక్కల తిరుపతి, నిమ్మల రాజ్ కుమార్ పాల్గొన్నారు

# కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యం



**చెన్నారావుపేట ఏప్రిల్ 16 (ప్రజావాణి):**మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై అదృశ్యమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఇల్ల రాజేంద్రప్రసాద్ (35) గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడనీ ఈ క్రమంలోనే ఇంట్లో కుటుంబ కలహాలు మొదలవ్వడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.గురువారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఫలితం లేకపోయింది. దీనిపై బాధితుడి భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రప్రసాద్ ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక సమావేశం

- జాగ్రత్తలు సూచించిన సబ్ కలెక్టర్
- ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 16:**మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి సబ్ కలెక్టర్ కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో భాగంగా వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ రేపు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. విద్యాశాఖకు సంబంధించి, పాఠశాల గదుల నిర్మాణం కోసం డీఈఓ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు, ఆమోదం కోసం వేచి చూడాల్సి ఉంటుందని ఎంఈఓ ప్రవీణ్ తెలిపారు. అలాగే రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖలకు చెందిన అధికారులు సమావేశంలో పాల్గొని మండలానికి సంబంధించిన సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించిన అధికారులు వాటికి తక్షణ చర్యలు తీసుకుంటామని, 99 రోజులలో సమస్యలకు పరిష్కారం అందిస్తామని స్పష్టం చేశారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగిలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తలకు దుస్తులు లేదా గొడుగు ధరించాలని సూచించారు. అలాగే ఈ వేసవికాలంలో గ్లూకోస్ పౌడర్ వంటి పదార్థాలు తీసుకోవడం, అవసరమైతే హాస్పిటల్ సేవలను వినియోగించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్యం,భద్రత మన అందరి బాధ్యత. చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారిస్తాయి" అని ఆమె పేర్కొన్నారు. ఎస్సీలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లకు రూ.10 లక్షలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సర్వగల్ల రవీందర్ డిమాండ్ చేశారు.ఇంచార్జి ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డికి వినతిపత్రంనీ అందజేశారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.5 లక్షలు సరిపోవడం లేదని తెలిపారు. ప్రజల సమస్యలను అధికారులు స్వీకరించారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల,గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# కరెంటోల్ల సమ్మె-- నిరాహార దీక్ష.



**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో ఈరోజు తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మంతినిలో నిర్వహిస్తున్న కరెంటోల్ల ల సమ్మె నిరాహార దీక్షకు బహుజన సమాజ్ పార్టీ పూర్తి మద్దతు పలికారు వారి న్యాయమైన డిమాండ్ విద్య అర్హత ఆధారంగా ఆర్టీసీ ఉద్యోగులకు కన్వర్షన్ చేయాలి ఆర్టీసీలకు ఏపీ ఎస్ ఈ బి రూల్ అమలు చేయాలి అన్ మార్ట్ వర్కర్లను గుర్తించాలి విద్యుత్ సంస్థలో 2026 ముందు అన్ని అర్హతలు ఉండి పనిచేస్తున్న వారిని ఆర్టిషన్లుగా గుర్తించాలి పనిచేస్తున్న పిస్ రేట్ కార్మికుల 2026 పిఆర్సి వేతన సవరణ అమలు చేయాలి జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి అని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజ నరసయ్య అన్నారు నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ అవి లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జింక ఉదయ్ జనగామ లింగయ్య స్వామిని పాల్గొన్నారు

# బాలల భవితకు అక్షర దీవెన..

- ఆరోగ్య భారతం కోసం పోషణ ప్రతిజ్ఞ!
- చెన్నారావుపేటలో వైభవంగా పోషణ పక్షోత్సవాలు
- పోషకాహార స్టాల్స్‌ను సందర్శించిన అధికారులు









**చెన్నారావుపేట ఏప్రిల్ 16 (ప్రజావాణి):**చిన్నారుల అక్షర క్రతువుకు.. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వేదికైంది చెన్నారావుపేట రైతు వేదిక. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల కేంద్రంలో పోషణ పక్షోత్సవాలను పండుగలా నిర్వహించారు. అటు పోషకాహారంపై అవగాహన ఇటు చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించే అక్షరాభ్యాస కార్యక్రమాలతో రైతు వేదిక ప్రాంగణం సందడిగా మారింది.

**అక్షరాభ్యాసం చేసిన అధికారులు**

కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు విద్యార్థి దశను పరిచయం చేస్తూ స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంఆర్వో అబిద్ అలీ, ఇంచార్జ్ ఎంపీడీవో ఆయేషా పర్వీన్, పిహెచ్ సి డాక్టర్ సరోజన లు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారుల చేత మొదటి అక్షరాలు దిద్దించి వారిని ఆశీర్వదించారు. అనంతరం అందరితో కలిసి పోషణ ప్రతిజ్ఞ చేయించి ఆరోగ్య నియమాలను వివరించారు.

**ఆకట్టుకున్న న్యూట్రిషన్ స్టాల్స్**

మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ ఫుడ్ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక చిరుధాన్యాలు, ఆకుకూరలు మరియు పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాముఖ్యతను అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కె.రాధ, వసంతి, ఐకేపీ వీఓ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సర్పంచులు, వార్డు మెంబర్లు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఓ ఈ (ఇంటర్) ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 16):** 2026–27 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో నడపబడుతున్న గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల ప్రతిభ కళాశాలలో (సిఓఈ) ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు ఈనెల 19 నాడు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. సిఓఈ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు గత నెల 16వ తేదీ నుండి ఈనెల 7వ తేదీ వరకు అంతర్జాలం (online) ద్వారా దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఈనెల 15 నుండి అధికారిక వెబ్సైట్ https://tgtwrescoe.aptonline in నుండి డౌన్లోడ్ చేసుకొని విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలలో సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# చిన్న దృష్టిలోపం కూడా పెద్ద ప్రమాదాలకు కారణమవుతుంది

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు..







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 16):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ -- అలైవ్ రహదారుల భద్రత వారోత్సవం కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డ్రైవర్లకు నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పరీక్షా విభాగాలను కలెక్టర్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పరీక్షల విధానం, ఉపయోగిస్తున్న పరికరాలు, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఆటో డ్రైవర్లకు ప్రాథమిక దృష్టి పరీక్షలతో పాటు దూర దృష్టి, సమీప దృష్టి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే అవసరాన్ని బట్టి కంటి ఒత్తిడి, కంటి ఆరోగ్య పరిస్థితులను కూడా పరిశీలించి, వివిధ రకాల కంటి సమస్యలను ముందుగానే గుర్తిస్తున్నారు.

కంటి పరీక్షలలో చూపు మందగించడం, మసకగా కనిపించడం, దూరం లేదా సమీపంలో స్పష్టంగా కనిపించకపోవడం వంటి సమస్యలను గుర్తించి, సంబంధిత వైద్యులు తగిన సూచనలు అందిస్తున్నారు. దృష్టి లోపం ఉన్న ఆటో డ్రైవర్లకు తక్షణమే కళ్లద్దాలు అందజేసి, అవసరమైన చికిత్సకు మార్గనిర్దేశం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైవర్లకు కంటి పరీక్షలు అత్యంత ముఖ్యమని, కంటి చూపు స్పష్టంగా లేకపోతే రహదారులపై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ప్రతి డ్రైవర్ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి, నిర్దిష్ట కాల వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

ప్రభుత్వం చేపడుతున్న ఉచిత కంటి పరీక్షా కార్యక్రమాలను డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని, తమ కంటి చూపును అశ్రద్ధ చేయకుండా సమీపంలో నిర్వహించే శిబిరాల్లో పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందడం ద్వారా డ్రైవర్లు సురక్షితంగా వాహనాలు నడపగలరని, తద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆటో డ్రైవర్లలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు రహదారులపై భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికీ నాణ్యమైన సేవలు అందించి, అవసరమైన వారికి వెంటనే కళ్లద్దాలు, చికిత్స అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాధ రామ్మోహన్, వైద్యులు, నర్సులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో కేసీఆర్ సభ విజయవంతం చేయాలి:

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**ప్రజావాణి పెద్దపల్లి,జిల్లా ఏప్రిల్ 16:**ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం పెద్దపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు.సమావేశంలో మాట్లాడుతూ ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు సభకు తరలిరావాలని సూచించారు. ఈ సభ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే సభగా నిలుస్తుందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ సభ వేదికగా మారుతుందని తెలిపారు. అందువల్ల పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ ఎంపీపీలు సంపత్ యాదవ్, స్రవంతి మోహన్ రావు, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, ప్యాక్ మాజీ చైర్మన్ సందీప్ రావు, ఓదెల మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బోయిని రాజమల్లు, మాజీ కౌన్సిలర్ పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు



మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 16:స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా విశేష పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పృధ్వి నవీన్ ఆధ్వర్యంలో తెల్లవారుజామునే శిరిడి సాయిబాబాకు అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. ముఖ్యంగా నిర్వహించిన పాలాభిషేకం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉదయం, సాయంత్రం కాకడ హారతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, ఉభయ దాతల సహకారంతో భక్తులకు స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

# వికలాంగురాలుకు ఆర్థిక సహాయం.

- గుంజపడుగు గ్రామ సర్పంచ్ సంధ్య బానేష్.



గుంజపడుగు. మన ప్రజావాణి. మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఈరోజు గ్రామానికి చెందిన మెరుగు రజిత వికలాంగురాలు యాక్సిడెంట్ జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన రజితకు ఎవరు లేక ఒంటరిగా జీవిస్తుంది ఈమె పరిస్థితి తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సంధ్య బానిస గారు బి ఎల్ డి యూత్ సహాయంతో రజితకు 8100 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు వారికి రజిత కృతజ్ఞతలు తెలియజేశారు

# హర్జా నాయక్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

- చెన్నారావుపేట పాత్రికేయుల బృందం....





చెన్నారావుపేట ఏప్రిల్ 16 (ప్రజావాణి) :మండల కేంద్రంలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన మెట్రో ఈవినింగ్ న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జాటోత్ యాకూబ్ నాయక్ తండ్రి హర్జనాయక్, అనారోగ్యంతో గురువారం మృతి చెందిన విషయం తెలుసుకునీ మండల పాత్రికేయుల బృందం కలిసి పాపయ్యపేట గ్రామానికి చేరుకొని హజ్జా నాయక్ మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మన్నెం వీరేందర్ రెడ్డి, మండల ప్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సుభాన్, చెలుకలపెల్లి రాజు,కూస సుదర్శన్, మల్లాడి వీరారెడ్డి, బేతి రజాకర్, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి, రాజేందర్, గూడెపు అమరేందర్,రమేష్, నిజాముద్దీన్ తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి:ఏప్రిల్ 16:రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందించడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు పెద్దపల్లి మండలం పరిధిలోని ఆర్.కే ఫంక్షన్ హాల్‌లో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, మితిమీరిన వేగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం అత్యవసరమని పేర్కొన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ (డిఫెన్సివే డ్రైవింగ్ ) ప్రాముఖ్యతను వివరిస్తూ, రోడ్డు పై పరిసరాలను గమనిస్తూ ఇతరుల పొరపాట్లను ముందుగానే అంచనా వేసుకుని జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. అలాగే హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం నివారించడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాలకు ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరు ఈ అవగాహనను ఇతరులకు చేరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో హాజరైన వారందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగాన్ని నివారించడం, ఇతరులకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ, ప్రభుత్వ విభాగాలు, ప్రజలు, యువత మధ్య సమన్వయం పెంపొందించి రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం లక్ష్యంగా చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో, ఎంపీడీఓ, ఎంఏఓతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్.







భద్రాద్రి జిల్లా బ్యూరో మన ప్రజావాణి (ఏప్రిల్ 16): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం రోజు మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో రహదారుల భద్రత అరైవ్ -- అలైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేశారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్‌అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు చేయూత వంటి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం మోడల్ గ్రామపంచాయతీలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వినూత్న ఆలోచనలతో ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో భూగర్భ జలాల్లో అధిక ఫ్లోరైడ్ సమస్య కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, గ్రామానికి సురక్షితమైన మంచినీటి సరఫరా కల్పించే దిశగా మిషన్ భగీరథ అధికారులను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ సమగ్ర సమీక్ష

- మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ లో సమీక్ష





భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 16): జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా సమగ్రంగా పరిశీలించారు. స్లాబ్ స్థాయికి చేరిన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, మార్కింగ్ చేసినవి, ఇంకా మార్కింగ్ చేయని ఇళ్ల వివరాలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా ఆలస్యం జరుగుతున్నట్లయితే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచిస్తూ, లబ్ధిదారులతో నిరంతర సమన్వయం కొనసాగించాలని తెలిపారు. నిర్మాణ సామగ్రి సరఫరా, ముఖ్యంగా ఇసుక రవాణా సక్రమంగా జరుగుతున్నదా అనే విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా ఇసుక కొరత లేదా రవాణా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ దశలు, పూర్తి స్థాయి వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. ప్రతి ఇల్లు ఏ దశలో ఉందో నిరంతరం పర్యవేక్షిస్తూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. దీనితో పాటు పారిశుద్ధ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వార్డుల వారీగా పారిశుద్ధ పనులు, చెత్త సేకరణ, డంపింగ్ వివరాలు వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ కార్మికుల పనితీరును పర్యవేక్షిస్తూ పట్టణాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సమయానికి పూర్తి చేసి, లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్.





భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 16): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం రోజు ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ ఓ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 40 ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. ప్రతి కేసులో దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని,చార్జ్‌షీట్లు ఆలస్యం లేకుండా దాఖలు చేయాలని అధికారులకు సూచించారు. బాధితులకు చట్టపరమైన రక్షణతో పాటు ప్రభుత్వ పరంగా అందించే పరిహారం, పునరావాస సదుపాయాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అట్రాసిటీ కేసుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేసిన కలెక్టర్, సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి కేసుల పరిష్కారంలో వేగం తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే బాధితుల గోప్యత, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ హక్కులపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మాట్లాడుతూ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల నిర్వహణలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి కేసును సున్నితంగా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని శ్రీలత, జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,కమిటీ మెంబర్లు సామ్యానాయక్‌లకావత్ వెంకటేశ్వర్లు లక్ష్మీ రాంబాయి, కోలూరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై అక్రమాలు... చూస్తున్న అధికారులు!



మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 16మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలు పెరుగుతున్నా అధికారులు కళ్ళు మూసుకుని చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూములను రక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, కొంతమంది ప్రభావశీలులు ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన చౌడేపల్లి PACS ఛైర్మన్ పగడాల హరి ప్రసాద్, ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు విఫలమవుతున్నారని తీవ్రంగా విమర్శించారు. వెంటనే అక్రమాలను అడ్డుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మండల పరిపాలన అధికారిని లీలా మాధవి కి అర్జీ రూపంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆవుల రామచంద్రయ్య, పగడాల హరిప్రసాద్,కార్తీక్, మరి కొందరు యూవకులు పాలొగొన్నారు. ఇంకా సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

# ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో ధర్నా చేపట్టాలి...

- ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపునిచ్చిన జేఏసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్16:** తెలంగాణ ఉద్యోగ , గెజిటెడ్ అధికారుల , ఉపాధ్యాయ , కార్మిక , పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి టిజీఈజేఏసి రాష్ట్ర కార్య వర్గం తీసుకున్న నిర్ణయం మేరకు తేదీ 17.04.2026 శుక్రవారం రోజున తల పెట్టనున్న మండల , డివిజన్ , జిల్లా స్థాయిలోని ఉద్యోగులు కార్యాలయము నందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు యాదాద్రి భువనగిరి జిల్లా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , సెక్రటరీ జనరల్ భగత్ సారథ్యంలో జిల్లాలోని అన్ని ఉద్యోగ సంఘాలతో టిజీఈజేఏసి సన్నాహక సమావేశంను స్థానిక జిల్లా ఐడిఓసి నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 2023 నుండి ఉద్యోగులకు రావాల్సిన రెండవ పిఆర్సిని వెంటనే అమలు చేయాలని , పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల 13 వేల కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని , ఉద్యోగులకు ఈహెచ్ఎస్ ను వెంటనే అమలు చేయాలని , కొత్త పెన్షన్ విధానంను 'సిపిఎస్' రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానంను ( ఓపఎస్) ను యధావిధిగా అమలు చేయాలని , అనే అంశము మీద తేది 17.04.2026 రోజున ఉద్యోగుల భోజన విరామ సమయంలో జరిగే ధర్నా కార్యక్రమమును మండల స్థాయి , డివిజన్ స్థాయి , జిల్లా స్థాయిలలో పెద్ద ఎత్తున ఉద్యోగులు గెజిటెడ్ ఆఫీసర్స్ పాల్గొనాలని సన్నాహక సమావేశం నందు తీర్మానము చేయనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు భగత్ , పి ఆర్ టి యు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి , కార్యదర్శి యుటిఎఫ్ అధ్యక్షులు యాదయ్య , భువనగిరి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్ , కార్యదర్శి శ్రీనివాస్,ట్రస్మా అధ్యక్షులు కృష్ణ , టీఎన్జీవో నాయకులు శ్రీకాంత్ , శశికాంత్ , డి. టి.ఎఫ్ లక్ష్మీ నరసింహ , శైలజ , శ్రీనివాస్ , డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి లింగయ్య , దుర్గాప్రసాద్ , యుఐఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

- సూర్యాపేటలో 'అరైవ్ అలైవ్




**ప్రజావాణి ఏప్రిల్ 16,సూర్యాపేట:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో న్యూ బస్ స్టాండ్ వద్ద 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ సీఐ వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్‌కు ఆటో, క్యాబ్ డ్రైవర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ మాట్లాడుతూ డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంవీఐ విక్రమ్ మాట్లాడుతూ.. వాహనాల ఫిట్‌నెస్ విషయంలో రాజీ పడకూడదని, ట్రాఫిక్ నిబంధనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ ఎస్సై సాయిరాం మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రవాణా శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- దళితులపై దాడికి ఎమ్మెల్యేనే బాధ్యుడు
- న్యాయం జరగకపోతే ఎంతటి పోరాటానికైన సిద్ధం
- ఏట్లఎర్రవల్లి నుంచే ఉద్యమం మొదలుపెడతాం
- ఎంఆర్‌పీఎస్ తీవ్ర హెచ్చరిక



**షాబాద్// ఏప్రిల్ 15(ప్రజావాణి ):** షాబాద్ మండలం ఏట్లఎర్రవల్లి గ్రామంలో దళితులపై జరిగిన దాడిని ఎంఆర్‌పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను గురువారం ఎంఆర్‌పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటన్నల్లో నర్సింహ, ఎంఎస్‌పీ (మహాజన సోషలిస్టు పార్టీ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేసారం శంకర్ రావు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పరామర్శించారు. అనంతరం వారు ఘటనా స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు.

**ఎమ్మెల్యే బాధ్యత వహించాలి..**

గ్రామంలోని దళితులపై అగ్రవర్ణాల వారు దాడి చేయడం హేయమైన చర్య అని, దీనికి స్థానిక ఎమ్మెల్యేనే పూర్తి బాధ్యత వహించాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు పెంటన్నల్లో నర్సింహా డిమాండ్ చేశారు. అధికార బలంతోనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఈ దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేని పక్షంలో పోలీస్ స్టేషన్ ముట్టడితో పాటు, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు.

**భూమిపై మీకే హక్కు ఉంది..**

గతంలో ప్రభుత్వం దళితులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై పూర్తి హక్కు వారికే ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని బాధితులకు భరోసా ఇచ్చారు. షాబాద్ ఎమ్మార్వోతో మాట్లాడి, తక్షణమే ఇళ్ల స్థలాలను కొలతలు వేయించి స్వాధీనం చేసుకోవాలి. ఏట్లఎర్రవల్లి గ్రామం నుంచే ఈ పోరాట ఉద్యమాన్ని మొదలుపెడతాం అని జిల్లా అధ్యక్షుడు నర్సింహ పిలుపునిచ్చారు. న్యాయం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని, బాధితులకు ఎంఆర్‌పీఎస్ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. అనంతరం షాబాద్ సీఐ కాంతారెడ్డిని కలిసి దళితులపై దాడి చేసిన సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరీ సురేంధర్‌రెడ్డి, వారి అనుచరునుల వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంగళవారం లక్ష్మన్, జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్, జిల్లా నాయకులు సిట్టిబాబు, వివిద మండలాల అధ్యక్షులు, ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, వివిద గ్రామస్థులు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లోక్ సభలో మహిళా బిల్లు ఆమోదం పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు హర్షం వ్యక్తం..

- బిల్లు ఆమోదం తో మహిళల కు రాజ్యాధికారం మరింత భాగస్వామ్యం..
- మహిళా సాధికారతకు మహిళా రిజర్వేషన్ బిల్లు పునాది..



**కోదాడ, ఏప్రిల్ 16/ ప్రజావాణి :** లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కోదాడ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం తో లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలో 33 శాతం స్థానాలు మహిళలకు చట్ట బద్దంగా దక్కుతాయన్నారు. బిల్లు ఆమోదం తో మహిళల కు రాజ్యాధికారం లో మరింత భాగస్వామ్యం దక్కుతుందన్నారు. మహిళా సాధికారతకు మహిళా రిజర్వేషన్ బిల్లు పునాది అన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు మంచి అవకాశం అన్నారు. దేశ యావత్ మహిళా లోకం నేడు ఆనందోత్సవాల్లో ఉందన్నారు.

# విజయవంతంగా అమలైన ప్రజాపాలన 99 రోజులో

- సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతమైన ప్రజాపాలన
- ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల
- ఎమ్మార్వో ఎండి అన్వర్
- ఎం ఈ ఓ - లక్ష్మణ్ నాయక్
- నూ డల్ ఆఫీసర్ రామ్ రెడ్డి









**షాబాద్//ఏప్రిల్ 16( ప్రజావాణి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి 99 రోజుల ప్రణాళిక షాబాద్ మండలంలో విజయవంతంగా పూర్తయిందని ఎంపిడిఓ అపర్ణ, తహశీల్దార్ ఎం డి అన్వర్ తెలియజేశారు. ఈ సందర్భంగా షాబాద్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో మండల పరిధిలో ఏం ఎస్ గార్డెన్ లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ రాష్ట్రం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ ప్రణాళిక అమలు చేసినట్లు మండలంలోని అన్ని కార్యక్రమాల్లో అన్ని రకాల శాఖలు కలసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి రామ్ రెడ్డి మాట్లాడుతూ... మండల పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. ఎప్పుడూ ఇదే విధంగా అన్ని రంగాలు సమన్వయంగా ఉండి అభివృద్ధి చేయాలని అన్నారు. షాబాద్ మండల ఎంపిడిఓ అపర్ణ,తహశీల్దార్ ఎం డి అన్వర్ మాట్లాడుతూ... మండల వారిగా వివిధ రంగాల వారిగా సాధించిన ఫలితాలు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండాల అశోక్ మాట్లాడుతూ...ఈ ప్రణాళికలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించగా, దోమల నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. అలాగే తాగునీటి సమస్యల పరిష్కారానికి బోర్ల మరమ్మతులు చేసి, నీటి సరఫరాను మెరుగు పరిచామని అన్నారు. గ్రామ రహదారుల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు వేగంగా పూర్తి చేశామని తెలిపారు. గ్రామ సమస్యలను ఎంపిడిఓ అపర్ణ కు విన్నవించారు. విద్యా రంగంలో షాబాద్ మండల పరిధిలోని 68పాఠశాల లో 8528 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్యక్రమం విద్యార్థులకు అల్పాహారం,పాలు పంపిణీ కార్యక్రమం విజయవంతం అయ్యిందని షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. వైద్య రంగాలలో కూడా అభివృద్ధి చర్యలు చేపట్టారు. పాఠశాలలలో సదుపాయాలను పెంచి, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించారు. ఈ 99 రోజుల ప్రణాళిక ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచడమే కాకుండా గ్రామీణాభివృద్ధికి బాటలు వేసిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,వివిధ గ్రామాల సర్పంచ్ లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో డీలిమిటేషన్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలి

- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే డిలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించండి.
- ఎర్ర అఖిల్ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు.



**ప్రజావాణి ఏప్రిల్ 16,సూర్యాపేట :** గురువారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, ఈ బిల్లును వ్యతిరేకించాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ అఖిల్ కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి చర్చ లేకుండా, ఎవరిని సంప్రదించకుండా, అప్రజాస్వామికంగా, పార్లమెంటులో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టారని, ఈ బిల్లు ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన చెందారు. గత కొన్ని దశాబ్దాల నుండి దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించడంలో ముందున్నాయని, కానీ ఉత్తరాది రాష్ట్రాలు పాటించకపోవడంతో అధిక జనాభా పెరిగిందని అన్నారు. 2011 జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ బిల్లును ఆమోదిస్తే ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు లభించి, దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోయే ప్రమాదం ఉన్నదని ఆయన తెలియజేశారు. ఒక బిల్లును ఆమోదించే ముందు శాస్త్రీయంగా పరిశీలించాల్సిన బాధ్యత పార్లమెంట్ పై ఉన్నదని, ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆయన అభిప్రాయపడినారు. ఈ విధానం రాజ్యాంగ విరుద్ధమే కాక, ఫాసిస్టు విధానాలకు కొనసాగింపు అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ బిల్లు వెనక్కు తీసుకునేంతవరకు దక్షిణాది రాష్ట్రాలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేసినారు. మా పార్టీ తరుపున ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామని తెలియజేసారు.

# తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

- ట్రాఫిక్ నియమాలు పాటించాలి.. ఏసీపీ తిరుపతి రెడ్డి.
- వాహనదారుల భద్రతే లక్ష్యం..సీఐ సంజీవ్.







**తిరుమలాయపాలెం, ప్రజావాణి:** రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, మితిమీరిన వేగంతో వాహనం నడపకుండా ఉండడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి ప్రాథమిక భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని, ఇది ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని తెలిపారు. అలాగే పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ, జీబ్రా క్రాసింగ్‌లను ఉపయోగించాలి అని సూచించారు. రోడ్డు భద్రతను కేవలం పోలీసులు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు మరియు ఇతర వాహనదారులతో రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ అవగాహన సదస్సుకు మండలంలోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# పరోక్షసేవగా బయలు వీరభద్రస్వామి వారి విశేషపూజ



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 16 ప్రజావాణి ):** సాయంత్రానికి అమావాస్య ఘడియలు రావడంతో శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామి వారికి దేవస్థానం విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది. కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. ఈ రోజు పరోక్షసేవ ద్వారా 31 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా కర్ణాటక, తమిళనాడు, న్యూఢిల్లీ, కేరళ, తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చును

# అగ్ని బాధిత కుటుంబానికి టీడీపీ మండల కమిటీ చేయూత



**ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం ఏప్రిల్ 16.:**:పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామ పంచాయతీ పరిధిలో గల గొల్లగట్ట గ్రామంలో బుద్ధుల సీతారాములు తండ్రి జోగయ్య ఇల్లు బుధవారం అగ్ని ప్రమాదానికి గురై పూరీళ్ళు పూర్తిగా దగ్నం అయ్యింది.ఆ అగ్ని ప్రమాదం లో సుమారు 5 లక్షల రూపాయలు ఆస్తి నష్టం వట్టిలింది. దాంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. అట్టి విషయాన్ని తెలుసుకున్న టీడీపీ మండల కమిటీ ఆ కుటుంబానికి చేయూత ఇచ్చింది.ఆ కుటుంబానికి టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య 3000 ఆర్థిక సహాయం అందించగా, మాజీ వైస్ యం పి పి రావి మాధవరావు నిత్యావసర వస్తువులు, స్టీల్ సామాగ్రి అందిచడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని బాధిత కుటుంబానికి టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని, వారికీ ప్రభుత్వం నుంచి వచ్చే సహాయాన్ని త్వరగా వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుండాల కమిటీ అధ్యక్షులు పెరలా వెంకటేశ్వర్లు,బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్,మండల మహిళా అధ్యక్షురాలు టేకుమల్ల రూప లక్ష్మి,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సాయలి బాబు, సోసైటీ డైరెక్టర్ రాసాల నరసింహ రావు,275భూత్ ఇంచార్జి ముత్యం నరేష్ గౌడ్, టీడీపీ నాయకులు ముక్క కిరణ్, గుండాల గ్రామ ఉపాధ్యక్షులు నడిపింటి వెంకన్న, టీడీపీ నాయకులు దానె రాజు,మడివి రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం





**గరిడేపల్లి ప్రజావాణి,ఏప్రిల్ 16** గరిడేపల్లి మండలంలోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ పురోగతిపై సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, సిబ్బంది హాజరై ప్రణాళిక అమలుపై సమగ్రంగా చర్చించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రణాళిక ద్వారా గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ప్రజలకు వివరించారు పేదల సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి,ఆరోగ్య,వ్యవసాయ,విద్య రంగాల్లో చేపట్టిన కార్యక్రమాల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ఇంకా పూర్తికాని పనులను వేగవంతం చేసి,నిర్ణీత గడువులో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత, వేగం పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోనున్నట్లు సంబంధిత శాఖల అధికారులు తెలిపారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను సమయానికి పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ,ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుకు మరింత వేగం తీసుకురావడంలో కీలకంగా నిలవాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సిహెచ్ పార్థసారథి, తాసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ,ఏవో ప్రీతమ్ కుమార్,ఎంఈఓ ఛత్రు నాయక్, డాక్టర్ నరేష్, గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజిగౌడ్, ఏఎస్ఐ జగన్, ఏ పీ ఓ సురేష్,ఏపీఎం అజయ్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో మూడవ (3)స్థానం సాధించిన

- శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయ విద్యార్థిని గుడికందుల హసిని ప్రియ





**జమ్మికుంట ఏప్రిల్ 16 ( ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోని శ్రీ విద్యాలయ ఆవాస విద్యాలయం విద్యార్థిని గుడికందుల హర్షిని రాష్ట్రంలో మూడో ర్యాంకు సాధించిన విద్యార్థిని శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారుజాతీయ విద్యా విధానంలో శ్రీ సరస్వతి విద్యాపీఠాలు విలువలతో కూడిన విద్యలనుఅందిస్తుందని437/440 అందుకే ఇంటర్మీడియట్లోహసిని ముందు ఉందని కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ , ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్, బచ్చు శివకుమార్, కనుమల గణపతి, దయ్యాల ప్రభాకర్, ఎక్కడి రఘుతం రెడ్డి, మెరుగు కృష్ణార్జున రావ్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ మ ఆచార్యులు పాల్గొన్నారు

# నేడు తవనంపల్లి లో ప్రజా దర్బార్ కార్యక్రమం



**తవణంపల్లి ఏప్రిల్ 16 ప్రజావాణి :** తవణంపల్లి మండల కేంద్రంలోని ప్రజా దర్బార్ నందు ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు పూతలపట్టు శాసనసభ్యుల కార్యాలయం నుండి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి మండలంలో పూతలపట్టు ఎమ్మెల్యే డా. కలికిరి మురళీమోహన్ ప్రజా దర్బార్ లో ఉదయం 8 గంటలకు మండలంలోని ఎగువ మోదలపల్లి పంచాయతీ గోపాలమిత్ర సెంటర్ నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ బంగారు పాల్యం ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ వారిచే, ఉచిత పశు వైద్య శిబిరంలో పాల్గొంటారని, అలాగే 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయము నందు ఎమ్మెల్యే పాల్గొనే ప్రజా దర్బార్ లో ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి నేరుగా తెలియజేసే అవకాశం అనంతరం సమస్యలకు, తక్షణమే పరిష్కార మార్గాలు, పరిష్కరించబడతాయని, తెలియజేశారు. ప్రజా దర్బార్ లో పాల్గొనే ప్రజలు తమ సమస్యలను దరఖాస్తులో స్పష్టంగా వ్రాసుకుని సంబంధిత పత్రాలు తప్పనిసరిగా జతపరచి తీసుకురావాలని తెలిపారు. మండలంలోని ప్రజలందరూ ఆవకాశాన్ని సద్వియం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అమలు చేయాలి...

- సమస్యల పరిష్కారానికి మండల సభ వేదిక కావాలి.
- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి పకడ్బందీ గా అమలు చేయాలని,మండల స్థాయిలో సమస్యల పరిష్కారానికి మండల సభ మంచి వేదిక అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలేరు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సభను ఏర్పాటు చేశారు. మండల ప్రత్యేక అధికారి వెంకట రమణారెడ్డి అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించనైనది.ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, ఇందిరమ్మ ఇల్లు, విద్యుత్ శాఖ, ఇందిరా కాంతి పథకం, చేయూత పింఛన్లు పంచాయతీ రాజ్ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో వారి శాఖపరమైన నివేదికల మీద పూర్తిస్థాయిలో సమీక్షించడం జరిగింది. సర్పంచ్ లకు, అధికారులకు అదనపు కలెక్టర్ తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చర్చలో భాగంగా యూరియా ఆప్ ని వినియోగించుకుని అవసరమున్న ప్రతి రైతు యూరియా పొందే విధంగా చూడాలని, వైద్యం ఆరోగ్యం చర్చలో ప్రభుత్వం కల్పిస్తున్న ప్రజా తెలుసుకొని ఆ సౌకర్యాలు వినియోగించు కునే విధంగా కోరారు. విద్యుత్ చర్చలో భాగంగా సూర్యగర్ వినియోగించుకుని సోలార్ విద్యుత్ ప్రోత్సహించాలని కోరారు. విద్యా చర్చలో భాగంగ గ్రామాల్లో పిల్లలందరినీ చేర్పించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలేరు ఎంపీడీవో శ్రీ సత్యాంజనేయ ప్రసాద్ తహసిల్దార్ ఆంజనేయులు , జిల్లా వైద్యాధికారి మనోహర్ , సీఐ డీ. యాదాద్రి, మండల పంచాయతీ అధికారి అనురాధ దేవి ,పర్యవేక్షకులు హరిత దేవి ,మరియు అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ ఆర్ట్ డే సెలబ్రేషన్స్ పాల్గొన్న

- ఆర్ట్ గ్యాలరీలో జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ గౌడ్
- ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు ఆర్ట్స్







**జమ్మికుంట ఏప్రిల్ 16 (ప్రజావాణి):**జమ్మికుంట ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆర్ట్ డే ను బుధవారం సాయంత్రం జమ్మికుంట పట్టణంలోని రఘు ఆర్ట్ గ్యాలరీలో జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటికి కనిపించే అందాలన్నీ కుంచతో రంగులు అందమైన చిత్రాలకు రూపం దాల్చేవారే ఆర్టిస్టులను అభివర్ణించారు సంగీతంగానంఎన్నో కలలు ప్రజలను ఆనందింప చేస్తాయని అన్నారుఅదేవిధంగా సీనియర్ ఆర్టిస్ట్ శిల్పా భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచంలో లియోనార్డ్ డావిన్సీ అనే గొప్ప కళాకారుడు మోనాలిసా చిత్రాన్ని అద్భుతంగా గీసి అత్యంత విలువైన పెయింటింగ్ గుర్తింపు వచ్చిందన్నారులియోనా డావెన్సీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 15న ప్రపంచ కళా దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారుఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భువనేశ్వర్ (శ్రీరామ్ ఆర్ట్స్), సీనియర్ ఆర్టిస్టులు వీరస్వామి (సిటీ ఆర్ట్స్) ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు ఆర్ట్స్ ) బ్రహ్మం (బ్రహ్మాస్) సంతోష్ (సంతు ఆర్ట్స్) సాయినాథ్ (మెర్సీ ఆర్ట్స్) కమల్ విశ్వ (కమల్) ఆర్ట్స్ , సంపత్ చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానము లో స్టానిక ఎన్నికల్లో అదికార పార్టీ మెజార్టీ సీట్లు గెలుపొందే అవకాశాలు ఉన్నాయి ?

- రాజకీయాలకు అతీతంగా పాలన సాగుతుంది.
- ముందుస్తుగా పలాస దేశము పార్టీ సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి టీం ప్రయత్నాలు చేస్తున్నారు
- ఉద్దాన ప్రాంతము లో గతములో స్తానిక ఎన్నికల్లో అధికార పార్టీ జులుం వల్లే ఆనాటి తెలుగు దేశము పార్టీ స్థానిక ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు?










**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఎంతో ముందు చూపున్న ఉద్దానం ములో గత ప్రభుత్వం హయాములో స్తానిక ఎన్నికల్లో ఏక పక్షంగా జరిగాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అదే విధానం ప్రస్తుత కూటమి సర్కారు అమలు చేసే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.నిజానికి ఉద్దానములో తెలుగు దేశము పార్టీ అండతో అనేక ప్రజాభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు తో పాటు అన్ని అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్నాయి.ఓట్లు వేయడానికి వెళ్ళే వారికి ప్రశాంతంగా ఓటు వేయకుండా అడ్డుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.అయితే ప్రస్తుము సర్పంచులు పదవీ కాలం ముగిసి పోయాయి. అయితే మరో మూడు నెలలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికలు సంబంధించి , పలాస నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ నేతలు ముందుస్తు జాగ్రత్తలు అలాగే ప్రచారం చేశారు. అయితే ఇక్కడ స్థానిక తెలుగు దేశము పార్టీ నేతలు ఆ దిశగా ప్రయత్నాలు చేయడము లేదని పలువురు పేర్కొంటున్నారు. గత సర్కారు స్తానిక ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్నో అడ్డదారుల్లో ప్రయాణం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. పోటీ చేసే తెలుగు దేశము స్తానిక ఎన్నికల లో నిలబడిన అభ్యర్థులపై భయము పెట్టారని ఆనాడు నేడు ఓటమి సర్పంచులు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఎంపీటీసీ,జెడ్పీసీ ఎన్నికలకు సంబంధించి కూడా ప్రత్యర్థులు పోటీకి రాకుండా గత ప్రభుత్వము అన్ని చట్ట వ్యతిరేక విధానాలు అమలు చేశారని ప్రస్తుతం ఇక్కడ చర్చ జరుగుతుంది. మరో మూడు నెలల తర్వాత జరిగే స్థానికి ఎన్నికల్లో తెలుగు దేశము పార్టీ మెజార్ట్ స్థానాలు కావడము దక్కించు కుంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.
సర్పంచులు ఎన్నికల ఫలితాలు రాత్రి రెండు గంటల వరకు సాగిస్తారా ?
ఉద్దాన ప్రాంతము గ్రామాల్లో గత ప్రభుత్వలు అధీనం లో జరిగినా సర్పంచ్లు ఎన్నికలు కు సంబంధించి ఓట్లు లెక్క వేయడానికి రాత్రి రెండు గంటల వరకు ఎన్నికల ఉద్యగులు గణాంకాల చేసే విధానం వల్ల అక్రమ ఓట్లు లెక్క లేదని నని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజాస్వామ్యంగా పోటీ జరగాలని తెలుగు దేశము పార్టీ సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆదేశాలు ఇది వరకే ప్రచారము చేశారు. ఇది ఇదేమైనా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజాస్వామ్యంగా పద్ధతిలో బరిలోకి దిగేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది అనిరాజకీయ విశ్లేషకులు అభిప్రాయం చేస్తున్నారు.


# ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

**ప్రజావాణి ఏప్రిల్16 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** ఈరోజు హైదరాబాద్లోని AICC ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని హైదరాబాద్ లోని మర్యాదపూర్వకంగా కలిసి కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు.కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు పొందుపరచడం సంతోషంగా ఉందని గడ్డం ఇందుప్రియని అభినందించారు.ఈ కార్యక్రమంలో, ఉపాధ్యక్షులు, పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్ ఉన్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# తెలంగాణలో కులాంతర వివాహాలు – కొన్ని సామాజికవర్గాల్లో మారుతున్న ధోరణులు




హైదరాబాద్, ఏప్రిల్ 16: తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు ఇంకా పరిమితంగానే ఉన్నప్పటికీ కొన్ని వర్గాల్లో మాత్రం మార్పు గణనీయంగా కనిపిస్తోంది. అయ్యంగార్లు, అయ్యర్లు వర్గంలోని 12 శాతం కుటుంబాల్లో కులాంతర వివాహాలు జరిగినట్లు సమగ్ర కుటుంబ సర్వే వివరాలు చెబుతున్నా యి. ఎస్సీ క్రిస్టియన్లు(9.9శాతం), రాజులు (8.7శాతం) కూడా ఈ దిశలో ముందంజలో ఉన్నారు. బీసీ–ఎ గంగిరెద్దులవారు, అగ్నికుల క్షత్రియులు, ఓసీ కాపులు, బ్రాహ్మణుల వంటి వర్గాల్లో కూడా ఈ ధోరణి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లో నివసించే వర్గాల్లో కుల పరిమితులు చాలా మేరకు తగ్గుతున్నాయి. మరోవైపు ఎస్టీ కొలాం(2.6 శాతం), బీసీ–డి మాలి(2.6శా తం), ఎస్టీ గోండ్లు(2.8శాతం) వంటి వర్గాల్లో కులాంతర వివాహాలు చాలా తక్కువగా నమోదు అయ్యాయి. వీటి వెనుక భౌగోళిక వేర్పాటు, సంప్రదాయాల ప్రభావం ముఖ్య కారణాలుగా చెబుతున్నారు. ఆర్థికంగా బలమైన వర్గాలైన ఓసీ వెలమలు(5.1శాతం), రెడ్లలో(4.4శాతం) కూడా కులాంతర వివాహాలు తక్కువగా జరిగాయిఆకస్మికంగా వచ్చే ఖర్చులతో అప్పులు : ఇది ఆర్థిక అభివృద్ధి ఉన్నా కుల ఆచారాలు ఇంకా బలంగానే ఉన్నాయనే అంశాలను సూచిస్తోంది. వివాహాలు లేదా వైద్య అవసరాల కోసం తీసుకునే అప్పులు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల చేస్తున్నాయి. ఆకస్మికంగా సంభవించే ఖర్చులు ఈ వర్గాలను అప్పుల బారిన పడేలా చేస్తున్నాయి. అలాగే అనధికార రుణదాతలపై ఆధారపడే పరిస్థితి కూడా ఈ వర్గాల్లో ఇప్పటికీ ఎక్కువగా ఉంది. బ్యాంకుల వంటి అధికారిక ఆర్థిక సంస్థల సేవలు వీరికి అందుబాటులో లేకపోవడాన్ని ఇది సూచిస్తోందని సమగ్ర సర్వేలో తేలింది.విద్యాస్థాయుల్లో అసమానతలు : రాష్ట్ర జనాభాలో 90 శాతంగా ఉంటూ ఒక్కొక్కటి 50,000 కంటే ఎక్కువ జనాభా కలిగిన 56 ప్రధాన కులాల విద్యా స్థాయుల్లో అసమానతలున్నాయని రాష్ట్ర ప్రభుత్వ నివేదిక వెల్లడించింది. ఓసీ(అప్పర్ క్యాస్ట్)ల్లో అందరి కంటే ఎక్కువగా జైనుల్లోనే విద్యాపరంగా అత్యంత వెనుకబాటుతనం ఉందని వెల్లడించింది. బీసీల్లోని బీసీ–ఏలో వడ్డెరలు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన వర్గంగా చివరి స్థానంలో ఉండటం గమనార్హం. ఓసీలైన రెడ్లు విద్యాసాధనలో బీసీ–సీలోని దళిత క్రైస్తవులు, బీసీ–బీలోని కంసాలి వంటి కొన్ని వెనుకబడిన తరగతుల వర్గాలతో సమానంగా ఉండటం విశేషం. ఓసీ ముస్లింలు విద్యాపరంగా కొంత వెనుకంజలో ఉన్నారు. వీరు అనేక బీసీ గ్రూపుల కంటే దిగువ స్థాయిలో ఉన్నారు. బీసీ–ఏలోని వాల్మీకులు, పిచ్చిగుంట్ల, బీసీ–ఇలోని ఖురేషి ముస్లింలు, బీసీ–బీలోని ఆరె మరాఠి, బీసీ–డీలోని మాలిలు, బీసీ–ఏలోని అగ్నికులక్షత్రియ, ముదిరాజ్ కులాలు మెజారిటీ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కంటే విద్యాపరంగా వెనుకబడి ఉన్నారు. ఆర్యవైశ్యులు, వెలమలు, బ్రాహ్మణుల్లో 37 శాతం : తెలంగాణలో డిప్లొమా, అంతకంటే ఎక్కువ ఉన్నతవిద్య చదివిన వారి సగటు 36.3 శాతంగా ఉంది. ఉన్నత విద్యాసాధనలో అగ్రస్థానంలో ఉన్న కులానికి, అట్టడుగున ఉన్న కులానికి మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా స్పష్టంగా ఉంది. ఎస్టీ కొలాం వర్గంలో కేవలం 4.4 శాతం మంది మాత్రమే డిప్లొమా లేదా అంతకంటే ఎక్కువ చదువును కలిగి ఉన్నారు. ఓసీలైన ఆర్యవైశ్యులు(కోమటి), వెలమలు, బ్రాహ్మణుల్లో అత్యధికంగా 37 శాతం మంది ఈ స్థాయి విద్య అభ్యసించారు. ఇది రాష్ట్ర సగటు కంటే దాదాపు రెట్టింపుగా ఉంది. విద్య విషయంలో ఎస్సీ గోండ్లు, బీసీ–డీ మాలిలు, బీసీ–ఇ ఖురేషి ముస్లింలు, బీసీ–ఏ వడ్డెర, వాల్మీకులు, బీసీ–ఇ షేక్ ముస్లింలు, ఎస్సీ మాదాసీలు, ఓసీ ముస్లింలు, అత్యంత వెనుకబడి ఉన్నారు. మరోవైపు చాలా వరకు ఓసీ కులాలతో పాటు సరిసమానంగా బీసీలు, క్రిస్టియన్లు, బీసీ–బీ పద్మశాలీలు, కంసాలి, పెరిక వంటి బీసీ కులాలు ఉన్నత విద్యలో మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాయి.

ఇంగ్లీష్? మీడియంలో : తెలంగాణలోని 56 ప్రధాన కులాలను పరిశీలిస్తే, ప్రతి కులం నుంచి 30 ఏళ్లలోపు ఉన్నవారిలో సగటున 47 శాతం మంది ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నారు. ఓసీల్లో బ్రాహ్మణులు, ఆర్యవైశ్యుల్లో ఇది 72 శాతం ఉండగా, ఎస్టీలైన కొలాం సామాజిక వర్గంలో కేవలం 11 శాతం మాత్రమే ఉంది. ఎస్సీ మాలల శాతం రాష్ట్ర సగటుతో సమానంగా ఉండగా, మెజారిటీ ఎస్సీ, ఎస్టీ కులాలు 47 శాతం సగటు కంటే తక్కువగానే ఉన్నాయి. ప్రతి కులం నుంచి సగటున 9.8 శాతం మంది పిల్లలు ప్రైవేటు లేదా ప్రభుత్వేతర స్కూళ్లకే వెళ్తున్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గంలో 38 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళు తుండగా, ఎస్సీ కొలాంలలో కేవలం 1 శాతం మందికే ఈ అవకాశం అందుబాటులో ఉంది.

కార్లలో 16.40 శాతంతో బ్రాహ్మణులే : అత్యధికంగా 16.40 శాతం బ్రాహ్మణుల ఇళ్లలో సొంత కార్లు ఉన్నాయి. ఓసీల వద్ద ఓబీసీల కంటే మూడు రెట్లు, ఎస్సీలు, ఎస్టీల కంటే ఐదు రెట్లు అధికంగా కార్లు కలిగి ఉన్నారు. రాష్ట్రంలో సగటున 3.20 శాతం కుటుంబాలకు సొంత కార్లున్నాయి. అత్యధిక శాతం బ్రాహ్మణ కుటుంబాలకు ఉండగా ఆ తర్వాత రాజులు, కమ్మలు, కాపులు, వైశ్యులు, వెలమలు, జైన్ల కుటుంబాల వారే ఎక్కవగా ఉన్నారు. బీసీ–సి క్రిస్టియన్లు, బీసీ–బిలోని కంసాలి కుటుంబాల్లో కూడా సగటు, అంతకంటే ఎక్కువగా కార్లు ఉన్నాయని తెలిసింది. అతి తక్కువగా ఎస్టీ కొలాంలో 0.2 శాతం కుటుంబాల్లో మాత్రమే కార్లు ఉన్నాయి.

# బీసీలు చట్టసభల్లో ఉన్నపుడే వారికి న్యాయం జరుగుతుంది: శ్రీనివాస్ గౌడ్



ఢిల్లీ, ఏప్రిల్ 16: తెలంగాణలో నిర్వహించిన కుల గణన గణాంకాలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బీసీల అసలు జనాభాను ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపిస్తున్నారని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 61 శాతం వరకు ఉన్న బీసీ జనాభాను తక్కువగా చూపిస్తూ వాస్తవాలను వక్రీకరించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ను ఇప్పటివరకు అమలు చేయలేదని, కులాల వారీగా ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోలేదని మండిపడ్డా రు.బీసీలకు తగిన రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా కేవలం పదవులు ఇస్తున్నామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీ కుటుంబాల వివరాలు సరిగ్గా సేకరించలేదనే కారణంతోనే తెలంగాణలో కుల గణన వివరాలు బయటపెట్టారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ గణాంకాలు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడం లేదని స్పష్టం చేశారు.బీసీలకు న్యాయం జరగాలంటే ముందుగా కామారెడ్డి డిక్లరేషన్ను పూర్తిగా అమలు చేయాల్సిందేనని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. చట్టసభల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని, బీసీలు చట్టసభల్లో ప్రాతినిధ్యం పొందినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో 56 శాతం పైగా ఉన్న బీసీ జనాభాకు తగిన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు.

# రేవంత్ ట్రాప్‌లో సౌత్ ప్రజలు పడరు



హైదరాబాద్, ఏప్రిల్ 16: కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు (ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోం దన్నారు. గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు.రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీఅధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు.

# డ్యూటీలో చేరకుంటే డిస్మిస్.. ఆర్టిజన్ల సమ్మెపై ట్రాన్స్‌కో ఉత్తర్వులు




హైదరాబాద్, ఏప్రిల్ 16: తెలంగాణ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు (ఆర్టిజన్లు) చేపట్టిన సమ్మె తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది. గత కొన్ని రోజులుగా తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టిజన్లు నిరసనలు తెలుపుతున్నారు. ఎక్కడికక్కడ విధులు బహిష్కరించి ఆందోళనలు చేపడుతున్నారు. విద్యుత్ ఉద్యోగులతో సమానంగా హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సమ్మెకు దిగిన ఆర్టిజన్లపై విద్యుత్ యంత్రాంగం సీరియస్ యాక్షన్ తీసుకునేందుకు రెడీ అయింది. సమ్మెను వెంటనే విరమించి ఉదయం 11 గంటలలోగా విధుల్లో రిపోర్ట్ చేయాలని.. లేనిపక్షంలో వారిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించినట్లుగానే పరిగణిస్తామని ట్రాన్స్‌కో బుధవారం రాత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.విద్యుత్ సరఫరా అనేది అత్యంత కీలకమైన నిత్యావసర సేవ అని ప్రభుత్వం గుర్తు చేసింది. టెస్మా చట్టం పరిధిలోకి వచ్చే ఏ రంగంలోనైనా సమ్మెలు చేయడం లేదా విధులకు ఆటంకం కలిగించడం చట్టరీత్యా నేరమని చెప్పింది. టెస్మా అమలులో ఉన్న సమయంలో సమ్మెకు పిలుపునివ్వడం అక్రమమని ట్రాన్స్‌కో స్పష్టం చేసింది. వినియోగదారులకు, ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని దీనిని అడ్డుకునే ఏ చర్యలనైనా సహించే ప్రసక్తే లేదని యంత్రాంగం హెచ్చరించింది.తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల ఐక్య కార్యాచరణ సమితి తమ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పారిశ్రామిక ట్రైబ్యునల్‌లో కేసు దాఖలు చేసింది. న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతున్న సమ్మెకు వెళ్లడం పారిశ్రామిక వివాదాల చట్టం, ఇతర సేవా నిబంధనలకు విరుద్ధమని ట్రాన్స్‌కో వివరించింది. కోర్టులో సమస్య ఉన్నప్పుడు చర్చల ద్వారా లేదా తీర్పు ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టేలా సమ్మె చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొంది. గడువు ముగిసిన తర్వాత కూడా విధుల్లో చేరని వారి స్థానంలో కొత్తవారిని నియమించుకోవడానికి లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం వెనకాడబోదని చెప్పింది. ఆర్టిజన్ల భవితవ్యం ఇప్పుడు వారు తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది.

# హైదరాబాద్ శివారులో అంతర్జాతీయ పండ్ల మార్కెట్.. త్వరలోనే టెండర్లు, మంత్రి కీలక ప్రకటన



హైదరాబాద్ :శివారు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ పండ్ల మార్కె ట్ ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ హబ్‌గా అవతరించడానికి రెడీ అవుతోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన క్షేత్రస్థాయి సర్వే పనులు విజయవంతంగా పూర్తి కావడంతో.. పనుల నిర్మాణానికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. 200 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సుమారు రూ. 1000 కోట్ల అంచనా వ్యయంతో వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ గ్లోబల్ గ్రీన్ మార్కెట్ కేవలం పండ్లకే కాకుండా పూలు, డ్రై ఫ్రూట్స్, పాల ఉత్పత్తులు, సీఫుడ్స్ వంటి వాటిని ఎక్స్‌పోర్టు చేయనున్నాయి.ఈ మార్కెట్ ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు కానున్నాయి. ఎగుమతులకు వీలుగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్వాలిటీ టెస్టింగ్ లాబొరేటరీలు, సుమారు 400 రిటైల్ అవుట్‌లెట్లు, 4 భారీ వేలం హాళ్లు నిర్మించనున్నారు. పండ్లు దెబ్బతినకుండా ఉండేలా అత్యాధునిక కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు ఉంటాయని మంత్రి తుమ్మల వెల్లడించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉండటం వల్ల రవాణా సౌకర్యం ఈ మార్కెట్‌కు అతిపెద్ద బలమని చెప్పారు. కొత్తపేట మార్కెట్ తరలింపు తర్వాత ప్రస్తుతం బాటసింగారంలో కొనసాగుతున్న తాత్కాలిక వ్యాపార కార్యకలాపాలన్నీ.. కోహెడ పనులు పూర్తికాగానే ఇక్కడికి షిఫ్ట్ కానున్నట్లు చెప్పారు. దీనివల్ల దళారీల ప్రమేయం తగ్గి రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా..దీనివల్ల దళారీదీనివల్ల దళారీల ప్రమేయం తగ్గి ల ప్రమేయం తగ్గి రోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు.క ొనుగోలు కేంద్రాల్లో వసతులుఇక తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. టార్పాలిన్‌లు, తేమ శాతం కొలిచే పరికరాలు, క్లీనింగ్ డ్రైయర్ల వంటి సామగ్రిని సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఉత్పత్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో జీరో బిజినెస్ చేసేవారి లైసెన్స్‌లను రద్దు చేయాలన్నారు. ఇలా వ్యాపారం చేయటానికి ఎవరైనా అధికారులు సహకరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో మొక్కజొన్నలను విక్రయించే రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తామని స్పష్టం చేశారు. యార్డుల్లో రైతుల సౌకర్యార్థం చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఇతర శాఖల నుంచి ఇంజినీరింగ్ అధికారులను డిప్యుటేషన్‌పై తీసుకోవాని మంత్రి తమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

# ఆస్తి కోసం కన్న కొడుకులను చంపాలని తండ్రి పన్నాగం




జనగామ, ఏప్రిల్ 16: ఆస్తి కోసం కన్న బిడ్డలనే చంపాలనుకున్నాడు ఓ కసాయి తండ్రి. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం పొట్టిగుబ్బడితండా గ్రామంలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కన్న కొడుకులను బిస్కెట్‌లో విషం కలిపి చంపాలని తండ్రి సుపారీ ఇవ్వడం కలకలం రేపింది. 2016 సంవత్సరంలో బానోతు శ్రీనివాస్, అనితలు వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. కుటుంబ కలహాల నేపథ్యంలో శ్రీనివాస్ వేరే గ్రామానికి చెందిన మూడవత్ మమతను రెండో వివాహం చేసుకున్నాడు. 20 గుంటల భూమి కుమారుల పేరు మీద ఉండటాన్ని తండ్రి జీర్ణించుకోలేకపోయాడు.ఆస్తి సొంతం చేసుకోవాలనే ఉద్దేశంతో శ్రీనివాస్ తన రెండవ భార్య మమతతో కలిసి పన్నాగం పన్నాడు. కుమారులకు బిస్కెట్‌లో విషం కలిపి ఇచ్చి చంపాలని నిర్ణయించి.. అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తికి సుపారీ ఇచ్చాడు. సుపారీ తీసుకున్న వ్యక్తి భయపడి గ్రామస్తులకు ఈ విషయాన్ని తెలిపాడు. గ్రామస్తులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్రీనివాస్, రెండో భార్యను పోలీసులు అదుపులోకి తీసుకుని జనగామ కోర్టులో హాజరుపరిచారు. వీరికి న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించింది. ఆస్తి కోసం కన్న తండ్రే కొడుకులను చంపాలని యత్నించడం స్థానికంగా సంచలనం సృష్టించింది.

# ఒక మంత్రికి 10 పర్సెంట్ అనే పేరుంది.




హైదరాబాద్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేం అలసిపోయాం. మీరు పెట్టే అవమానం.. ఈ వ్యవస్థలో మాకు జరిగే అన్యాయాన్ని, అవమానాన్ని చక్కదిద్దే స్థితిలో మీరు లేరు. కారణమేంటో మీరే చెప్పాలి. దీని క్కారణమేంటి.. నీ వెనుక గుంతలు తవ్వుతున్నరు.. నల్లికుట్లోళ్లు ఎవరు ..? చెప్పమంటవా..? నీ గవర్నమెంట్ కూలిపోవడానికి చాలా సిద్ధంగా ఉంది. నువ్వు ఒక్కడివే పనిచేస్తే కుదరదు కదా.. వర్గీకరణ అయిన తర్వాత కూడా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సమావేశాలు పెడితే నువ్వేమైనా చేయగలిగావా...? అని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అసలు అవినీతి పరులను ఒక్కన్నన్నా నువ్వు తీసేసినవా..? ఒక్కడి మీదనన్నా నువ్వు యాక్షన్ తీసుకున్నవా.. అసలు ఎవరు అవినీతి పరులు.. ఈ గుంతలు తవ్వేటోడు ఎవరు..? అవినీతిలో 10 శాతం అని పేరు పడ్డ మంత్రి ఎవరు..? అసలు నీ పార్టీ ఎట్లొస్తది. ఇంత బహిరంగ అవినీతి రాష్ట్రంలో ఏ మూలకెళ్లి ఎవరిని అడిగినా..

# బోడుప్పల్‌లో ఘోరం.. నాలుగేళ్ల చిన్నారికి యాసిడ్ తాగించిన పిన్ని!



మేడ్చల్: జిల్లాలోని బోడుప్పల్‌లో గుండెలు పసివాడి ప్రాణాల మీదకు తెచ్చింది ఓ మహిళ. తన కొడుకును ఇంట్లో సరిగ్గా చూడటం లేదనే అక్కసుతో, తోడికోడలి నాలుగేళ్ల కుమారుడికి కిరాతకంగా యాసిడ్ తాగించింది. ఈ దారుణ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేవలం కుటుంబంలో వివక్ష చూపుతున్నారనే చిన్న కారణంతో పసివాడిపై ఇంతటి అమానుషానికి ఒడిగట్టడం స్థానికంగా కలకలం రేపుతోంది.పోలీసుల కథనం ప్రకారం.. బోడుప్పల్ శ్రీనివాస కాలనీలో నివసించే పర్వతం సతీష్ కుమార్, అంజమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. వారంతా ఒకే ఇంట్లో కలిసి ఉంటున్నారు. అయితే, తన పెద్ద కొడుకు కుమారుడిపై (4) మామగారు ఎక్కువ ప్రేమ చూపిస్తున్నారని, తన బిడ్డను పట్టించుకోవడం లేదని చిన్న కోడలు మంజుల మనసులో కక్ష పెంచుకుంది. ముఖ్యంగా మామగారు తన చేతిపై పెద్ద మనవడి పేరును పచ్చబొట్టుగా వేయించుకోవడంతో ఆమె ఓర్వలేకపోయింది. ఎలాగైనా ఆ పిల్లాడిని అడ్డుతొలగించుకోవాలని పథకం వేసింది.గతంలో కూడా ఆ పిల్లాడిని ఊపిరి ఆడకుండా చేయడం, మేడపై నుంచి కింద పడేయాలని చూడటం వంటి ప్రయత్నాలు చేసింది. అయితే కుటుంబ సభ్యులు గమనించడంతో అప్పట్లో ప్రమాదం తప్పింది. కానీ, ఈ నెల 9న ఎవరూ లేని సమయంలో పిల్లాడిని కిచెన్‌లోకి తీసుకెళ్లి, 'జ్యూస్ తాగితే చాక్లెట్ ఇస్తాను' అని నమ్మించి యాసిడ్ తాగించింది. పిల్లాడు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రులు వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కోహ్లీని ఆశ్చర్యపరిచిన మయాంక్ యాదవ్

క్రికెట్ మైదానంలో పోటీ ఎంత తీవ్రంగా ఉన్నా, ఆటగాళ్ల మధ్య ఉండే గౌరవం ఆటకు అసలైన అందాన్ని తెస్తుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో అటువంటి ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ యువ ప్లేయర్ చేసిన ఒక పని, విరాట్ కోహ్లీని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. లక్నో సూపర్ జెయింట్స్ నిర్దేశించిన 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి విరాట్ కోహ్లీ (49 పరుగులు, 34 బంతులు) అద్భుతమైన పునాది వేశారు. తన క్లాసిక్ షాట్లతో చిన్నస్వామి స్టేడియాన్ని హోరెత్తించిన కోహ్లీ, కేవలం ఒక పరుగు దూరంలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నారు. అయితే, ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకున్న తర్వాత, మైదానంలో ఆటగాళ్లందరూ ఒకరినొకరు అభినందించుకుంటున్న సమయంలో ఒక విశేషం జరిగింది. లక్నోకు చెందిన ఒక యువ ఫాస్ట్ బౌలర్ (వార్తల ప్రకారం మయాంక్ యాదవ్ లేదా యువ పేసర్ మయుక్ చౌదరి) విరాట్ కోహ్లీ దగ్గరికి వెళ్లి, ఆయన పట్ల ఎంతో వినయాన్ని ప్రదర్శించారు. కోహ్లీని ఒక లెజెండ్‌గా భావించే ఆ యువ బౌలర్, కోహ్లీ దగ్గరికి వచ్చి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లుగా ప్రవర్తించడమే కాకుండా, వికెట్ల మధ్య కోహ్లీ వేగం మరియు ఫిట్‌నెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ హఠాత్పరిణామానికి కోహ్లీ కాసేపు ఆశ్చర్యపోయినా, వెంటనే ఆ యువ ఆటగాడిని ఆత్మీయంగా హత్తుకుని మెచ్చుకున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ చీలమండ గాయంతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వచ్చాయి. అందుకే ఆయన ఈ మ్యాచ్‌లో 'ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్'గా బరిలోకి దిగారు. ఫీల్డింగ్ చేయకపోయినా, బ్యాటింగ్ సమయంలో ఆయన క్రీజులో పరిగెత్తిన తీరు చూస్తుంటే ఎక్కడా గాయం లక్షణాలు కనిపించలేదు. ఆ యువ బౌలర్ కూడా ఇదే విషయాన్ని కోహ్లీతో చర్చిస్తూ, "మీ ఎనర్జీ లెవల్స్ చూస్తుంటే మాకే ఆశ్చర్యంగా ఉంది" అని అన్నట్లు తెలుస్తోంది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ బౌలర్లు రసిక్ సలాం (4/24), భువనేశ్వర్ కుమార్ (3/27) అద్భుత ప్రదర్శనతో లక్నోను 146 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం కోహ్లీ 49 పరుగులతో మెరవగా, చివర్లో రజత్ పాటిదార్ (27), జితేష్ శర్మ (23) మెరుపులు మెరిపించి ఆర్‌సీబీకి సునాయాస విజయాన్ని అందించారు. కేవలం 15.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు, తమ రన్ రేట్‌ను భారీగా మెరుగుపరుచుకుని టేబుల్ టాపర్‌గా నిలిచింది.

# వరల్డ్ టైటిల్ రేసులో వైశాలి



చెస్ ప్రపంచంలో భారత యువ కెరటం వైశాలి రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన మహిళల కాండిడేట్స్ టోర్నమెంట్ 2026లో విజేతగా నిలిచి ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం జూ వెన్‌జున్‌తో తలపడే అవకాశాన్ని దక్కించుకుంది. ఆఖరి రౌండ్లో రష్యా క్రీడాకారిణి కటెరినా లగ్నోపై అద్భుత విజయం సాధించిన వైశాలి రమేష్ బాబు.. మొత్తం 14 రౌండ్లలో 8.5 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో ప్లే-ఆఫ్స్ అవసరం లేకుండానే ఆమెను విజేతగా ప్రకటించారు. టోర్నీ ఆరంభంలో తక్కువ రేటింగ్ కలిగిన క్రీడాకారిణిగా బరిలోకి దిగిన వైశాలి, అసాధారణ ప్రతిభను కనబరిచింది. చివరి రౌండ్ మొదలయ్యే సమయానికి ఆరుగురు క్రీడాకారిణులు రేసులో ఉండటంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే వైశాలి తన ప్రత్యర్థి లగ్నోను తెలివిగా ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో ఆమె తన రేటింగ్‌ను 26 పాయింట్ల వరకు పెంచుకోవడమే కాకుండా, తన కెరీర్‌లో అత్యుత్తమ మైలురాయిని చేరుకుంది. మరోవైపు బిబిసార అసౌబాయేవా తన చివరి గేమ్‌లో దివ్య దేశ్‌ముఖ్‌తో డ్రా చేసుకుని రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఝూ జిన్నర్, అలెగ్జాండ్రా గోర్యాచ్కినా సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచారు. వైశాలి గెలుపుపై భారత చదరంగ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. "వైశాలి అద్భుతమైన సన్నద్ధతను, పట్టుదలను ప్రదర్శించింది. కష్టాలను ఎదుర్కొని విజయాన్ని అందుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇద్దరు భారతీయులు ఉండటం గర్వకారణం" అని ఆయన ప్రశంసించారు. వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీలో శిక్షణ పొందిన వైశాలికి ఈ విజయం చాలా ప్రత్యేకం. గతంలో గ్రాండ్ స్విస్ టైటిళ్లను గెలుచుకున్న వైశాలి, ఇప్పుడు ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్ బెల్టుపై కన్నేసింది. చెన్నైకి చెందిన ఈ యువ గ్రాండ్ మాస్టర్, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ కీర్తిని మరోసారి ఇనుమడింపజేసింది. రాబోయే టైటిల్ పోరులో ఆమె జూ వెన్‌జున్‌కు గట్టి పోటీనిస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.



# ముకుల్ చౌదరికి కృనాల్ పాండ్యా వార్నింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ గెలుపొంది.. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో తొలిస్థానానికి ఎగబాకింది. అయితే ఈ మ్యాచ్ జరుగుతున్న తొలి ఇన్నింగ్స్ అనగా లక్నో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మైదానంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరిగింది. లక్నో బ్యాటర్ ముకుల్ చౌదరితో ఆర్సీబీ లెగ్ స్పిన్నర్ కృనాల్ పాండ్యా మధ్య వివాదం చెలరేగింది. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో ముకుల్ చౌదరి ఓ పవర్ ఫుల్ షాట్ కొట్టగా.. అదే సమయంలో వారిద్దరి మధ్య మాటలు జారినట్లు తెలుస్తోంది. అయితే కెమెరాలో ఆర్సీబీ స్పిన్నర్ కృనాల్ పాండ్యా కోపంతో అరుస్తున్నట్లు చూపించారు. కానీ, వారిద్దరి మధ్య ఏం జరిగిందనే విషయం తెలియరాలేదు. అయితే పిచ్‌లో ఉండే వికెట్ మైక్స్ వారి మాటలను రికార్డు చేశాయి. బౌండరీ తర్వాత కృనాల్ పాండ్యా స్లెడ్జింగ్‌కు పాల్పడినట్లు తెలిసింది. ముకుల్ చౌదరి మొదట కొట్టిన భారీ షాట్ తర్వాత.. కృనాల్ పాండ్యా ఆ బ్యాటర్‌ను స్లెడ్జింగ్ చేస్తూ, మరోసారి అదే షాక్ ఆడమని సవాలు విసిరాడు. క్రీజ్‌లో మానసిక ఒత్తిడిని కలిగించే ప్రయత్నంలో, పాండ్యా తర్వాతి బంతినే కొట్టమని చౌదరిని స్పష్టంగా సవాలు చేశాడు. అదే విధంగా తన తర్వాతి బాల్‌లో కూడా బౌండరీతో ముకుల్ అలరించాడు. ఆ షాట్ తర్వాత ముకుల్ పాండ్యాతో నేరుగా కళ్ళలోకి చూస్తూ, తాను సవాలును స్వీకరించానని చెప్పాడు. తన తర్వాతి ఓవర్‌లో బ్యాటర్ వికెట్ తీస్తానని పాండ్యా శపథం చేయడంతో ఈ వాగ్వాదం కొనసాగింది. టీ20 క్రికెట్ మ్యాచ్ టెన్షన్ వాతావరణంలో స్లెడ్జింగ్ లేదా ఇరు టీమ్స్ సవాళ్లు సాధరణమైనా.. అయితే అందుకు కొంత హద్దు ఉంది. ప్రస్తుతం వీరిద్దరి వాగ్వాదం ఇప్పుడు ఐపీఎల్ నిర్వహణ అధికారుల వద్దకు చేరింది. క్రికెట్ స్ఫూర్తిని కాపాడేందుకు ఆటగాళ్ల ప్రవర్తన మరియు మైదానంలో దూకుడుకు సంబంధించి ఐపీఎల్ పాలక మండలి కఠినమైన మార్గదర్శకాలను పాటిస్తుంది. పరిస్థితి శారీరక ఘర్షణగా మారకుండా నివారించడానికి, స్టేడియంలో ఉన్న అంపైర్లు ఆటగాళ్లను నిశితంగా గమనిస్తూ కనిపించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి మ్యాచ్ రిఫరీ నుండి వచ్చే ఏవైనా తదుపరి నివేదికల వల్ల, సంబంధిత ఆటగాళ్లకు జరిమానాలు లేదా అధికారిక హెచ్చరికలు విధించే అవకాశం ఉంది.



# రిషబ్ పంత్ ఎడమ మోచేతికి గాయం

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషబ్ పంత్ బ్యాటింగ్ చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. మూడవ ఓవర్‌లోనే ఎయిడెన్ మార్క్రమ్ అవుట్ అవ్వడంతో క్రీజులోకి వచ్చిన పంత్, జోష్ హాజిల్‌వుడ్ వేసిన నాలుగో ఓవర్‌లో ఇబ్బంది పడ్డాడు. హాజిల్‌వుడ్ సంధించిన ఒక షార్ట్ డెలివరీని భారీ షాట్ ఆడబోయిన క్రమంలో బంతి నేరుగా పంత్ ఎడమ మోచేతికి బలంగా తగిలింది. ఆ దెబ్బకు పంత్ విపరీతమైన నొప్పితో మైదానంలోనే విలవిలలాడిపోయాడు. ఫిజియో వచ్చి ప్రాథమిక చికిత్స చేసినప్పటికీ పంత్ నొప్పి తగ్గలేదు. ఆ బాధ భరించలేక అతను కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారందరినీ కలిచివేసింది. బ్యాటింగ్ కొనసాగించలేక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగే ముందు, తన వాచిన మోచేతిని బౌలర్ హాజిల్‌వుడ్‌కు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశాడు. పంత్ మైదానాన్ని వీడటంతో లక్నో క్యాంప్‌లో ఆందోళన మొదలైంది. అయితే, తన జట్టు కోసం పంత్ అద్భుతమైన పోరాట పటిమను కనబరిచాడు. 16వ ఓవర్‌లో ఆయుష్ బదోని అవుట్ అయిన తర్వాత, తన ఎడమ చేతికి భారీగా బ్యాండేజ్ కట్టుకుని మళ్ళీ క్రీజులోకి వచ్చాడు. తన ఆరోగ్యం కంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని పంత్ నిరూపించాడు. అయితే ఒక్క పరుగుకే వెనుదిరగడం ఫ్యాన్స్ కు నిరాశ కలిగించినా, అతని ఫైటింగ్ స్పిరిట్ ను అంతా మెచ్చుకుంటున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు లక్నో ఓపెనర్ మిచెల్ మార్ష్ బ్రాడ్‌కాస్టర్లతో మాట్లాడుతూ టీ20 క్రికెట్ మారుతున్న తీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.



# సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌కు ధోనీ దూరం!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ లీగ్‌లో ఏకంగా 5 సార్లు ట్రోఫీ ని గెలుచుకొని..మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీగా నిలిచింది. కానీ, గత రెండు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో మ్యాచ్ గెలిచేందుకే తీవ్రంగా శ్రమిస్తోంది. కొన్ని సందర్భాల్లో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుభాగన ఉండి ట్రోల్స్ కు గురవుతోంది. అయితే చెన్నై గెలుపులోనూ ధోనీ ఉండగా.. ఇప్పుడు టీమ్‌లో ధోనీ లేకపోవడమే జట్టు వైఫల్యానికి ప్రధాన కారణమని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ సీజన్‌లో గాయం కారణంగా రెండు వారాల పాటు దూరమైన మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. లేకపోవడం చెన్నై టీమ్ వైఫల్యానికి కారణంగా తెలుస్తోంది. దీంతో ధోనీ ఎప్పుడొస్తాడని సీఎస్కే టీమ్ సహా అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే శనివారం ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న మ్యాచ్‌లో ధోనీ ఆడబోతున్నాడనే వార్తలు వచ్చాయి. కానీ, ఈ మ్యాచ్‌కు కూడా ధోనీ అందుబాటులో ఉండడం లేదని సమాచారం. సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. ఏప్రిల్ 23న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగే ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో అందుబాటులో ఉంటాడని తాజా సమాచారం. పిక్క కండరాల గాయం కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. ధోనీ లేకుండా చెన్నై ఆడిన మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 3 ఓటములతో సతమతమవుతోంది. అయితే సీఎస్కే తరువాతి మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఏప్రిల్ 18న జరగనుంది. అయినా కూడా ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడనున్నాడని తెలుస్తోంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. సీఎస్కే వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌కు దగ్గరగా ఉన్నాడు. 2011 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను భారత్‌కు అందించిన వాంఖడే మైదానంలో జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలతో సీఎస్కే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇటీవలే కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో మ్యాచ్‌కు ముందు, ధోనీ సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీతో కలిసి శిక్షణ తీసుకున్నాడు. కానీ, అతను మైదానంలోకి రాలేదు.

# ముంబై ఇండియన్స్‌లోకి క్రిష్ భగత్

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. గాయం కారణంగా టోర్నీకి దూరమైన యువ ఆటగాడు అథర్వ అంకోలేకర్ స్థానంలో క్రిష్ భగత్ అనే కొత్త కుర్రాడిని జట్టులోకి తీసుకుంది. సీజన్ ప్రారంభానికి ముందే అంకోలేకర్ మోకాలి గాయంతో తప్పుకోగా, నాలుగు మ్యాచ్‌ల తర్వాత ముంబై మేనేజ్‌మెంట్ ఈ రీప్లేస్‌మెంట్‌ను అధికారికంగా ప్రకటించింది. నేడు పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందే ఈ మార్పు చోటుచేసుకోవడం విశేషం. 21 ఏళ్ల క్రిష్ భగత్ రైట్ హ్యాండ్ ఆల్‌రౌండర్. ఇతడు దేశవాళీ క్రికెట్‌లో పంజాబ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. క్రిష్ ఒక మంచి పేస్ బౌలర్ మాత్రమే కాదు, లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ షాట్లు ఆడగల సమర్థుడు. గత రెండేళ్లుగా ఇతడు ముంబై ఇండియన్స్ ట్రయల్స్‌లో పాల్గొంటున్నాడు. ఈ ఏడాది జరిగిన డివై పాటిల్ టీ20 కప్‌లో రిలయన్స్ జట్టు తరపున ఆడి తన ప్రతిభను చాటుకున్నాడు. క్రిష్ భగత్ ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభం నుంచి ముంబై ఇండియన్స్ జట్టుతో ఒక సపోర్ట్ బౌలర్‌గా ప్రయాణిస్తున్నాడు. ప్రాక్టీస్ సెషన్లలో, ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో ఇతడు వేసిన బంతులకు కోచింగ్ స్టాఫ్ ఫిదా అయిపోయారు. "క్రిష్ చూపించిన అంకితభావం, కష్టపడే తత్వం మమ్మల్ని ఆకట్టుకున్నాయి. అందుకే అతడిని ప్రధాన జట్టులోకి తీసుకున్నాం" అని ముంబై ఇండియన్స్ ఒక ప్రకటనలో తెలిపింది.




# మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు

## రమేశ్‌బాబు తనయుడు తెరంగేట్రం

## జయకృష్ణ హీరోగా శ్రీనివాసమంగాపురం

మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే 'శ్రీనివాస మంగాపురం' చూడాల్సిందే. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరురుడ రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానాయకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నానా?' అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్‌లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. శ్రీను, మంగా అనే యువ జంట చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. 'అందమైన జంట, ఆకట్టుకునే ప్రేమకథ, హత్తుకునే భావోద్వేగాలు, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోన్న చిత్రమిది. తిరుపతి నేపథ్యం సినిమాకి మరింత కొత్తదనాన్ని తీసుకొచ్చింద'ని సినీవర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: జయకృష్ణ, కూర్పు: మాధవ్ కుమార్ గుళ్లపాటి, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్.




# వరుణ్ తేజ్ మోకాలికి శస్త్రచికిత్స...

## పవన్ కల్యాణ్ స్పందన

యువ హీరో వరుణ్ తేజ్ త్వరగా కోలుకోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. 'బరి' సినిమా కోసం ప్రాక్టీస్ చేస్తుండగా వరుణ్ తేజ్ తీవ్రంగా గాయపడగా ఆయన మోకాలికి శస్త్రచికిత్స జరగడం తెలిసిందే. దీనిపై పవన్ స్పందించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు."యువ కథానాయకుడు వరుణ్ తేజ్ 'బరి' చిత్రం కోసం ప్రాక్టీస్ చేస్తుండగా గాయపడి మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారని తెలిసింది. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. వైద్యులు, ఫిజియోథెరపిస్టుల సలహాలు పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ కెమెరా ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.ప్రస్తుతం వరుణ్ తేజ్ వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారు.






# స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.

# సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ..ఏక్‌దిన్


స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) అమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమీర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.




# తన ఫొటోలతో ప్రచారం చేసుకున్నారంటూ తమన్నా పిటిషన్.. కొట్టివేసిన హైకోర్టు

'పవర్ సోప్స్' కంపెనీపై ప్రముఖ సినీ నటి తమన్నా దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. తన ఆరోపణలకు సంబంధించి ఆమె తగిన సాక్ష్యాలు చూపలేకపోవడంతో న్యాయస్థానం పిటిషన్‌ను తోసిపుచ్చింది. బ్రాండ్ ప్రమోషన్స్‌కు సంబంధించి తమన్నా, పవర్ సోప్స్ కంపెనీ మధ్య 2008లో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం 2009 అక్టోబర్ వరకు తమన్నా ఫొటోలతో పవర్ సోప్స్ ప్రచారం చేసుకోవడానికి అనుమతి ఉంది.అయితే ఒప్పందం గడువు ముగిసినప్పటికీ 2010-2011 మధ్య ఈ సంస్థ తన ఫొటోలను అనుమతి లేకపోయినప్పటికీ ఉపయోగించుకుందని తమన్నా ఆరోపించారు. ఇందుకు గాను తనకు రూ.1 కోటి పరిహారం నష్టపరిహారం ఇప్పించాలని కోర్టును ఆశ్రయించారు. అయితే ఇందుకు సంబంధించి సాక్ష్యాలు చూపలేదంటూ కోర్టు తమన్నా పిటిషన్‌ను కొట్టివేసింది.







# సింగరేణి నేపథ్యంలో సంయుక్త తాజా చిత్రం 'బ్లాక్ గోల్డ్'

టాలీవుడ్ 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్ తన తాజా చిత్రం 'బ్లాక్ గోల్డ్' షూటింగ్‌లో ఎదురైన సవాళ్లను వివరిస్తూ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. సినిమా తెరపై ఎంత గ్లామరస్‌గా కనిపించినా, దాని వెనుక చిత్ర యూనిట్ పడే శ్రమ ఎంతటిదో ఆమె పెట్టిన పోస్ట్ నిరూపిస్తోంది.

సింగరేణి బొగ్గు గనుల నేపథ్యంలో సాగే ఈ సినిమా కోసం చిత్ర యూనిట్ మంచిర్యాలలో షూటింగ్ నిర్వహించింది. అక్కడ 40 నుంచి 45 డిగ్రీల తీవ్రమైన ఉష్ణోగ్రతల మధ్య పనిచేయడం తమను శారీరకంగా, మానసికంగా పరీక్షించిందని సంయుక్త పేర్కొంది. మండుతున్న ఎండలు, తీవ్రమైన అలసట వేధించినప్పటికీ చిత్ర బృందం ఎక్కడా వెనకడుగు వేయకుండా పనిచేసిందని ఆమె కితాబునిచ్చింది. డీహైడ్రేషన్ బారిన పడకుండా తన పర్సనల్ టీమ్ (నిహారిక, పార్థు) తీసుకున్న జాగ్రత్తలు, దర్శకుడు యోగి అందించిన ప్రోత్సాహం వల్లే ఈ కఠినమైన షెడ్యూల్‌ను పూర్తి చేయగలిగానని తెలిపింది.మంచిర్యాల షెడ్యూల్ ముగిసిన వెంటనే సంయుక్త నేరుగా తిరుమలకు చేరుకుంది. శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్న ఆమె, ఆ ప్రశాంతతలో దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఎంతటి ఒత్తిడిలో షూటింగ్ ప్రారంభించానో, అంతే ఉత్సాహంతో తిరిగి వస్తున్నానని ఆమె ఆనందం వ్యక్తం చేసింది.

# సందీప్ కిషన్ ...పవర్‌పేట

'పవర్ పేట'సినిమాపై గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. సందీప్ కిషన్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కనుంది. సందీప్ యాక్టింగ్ కెరీర్‌కు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త సినిమా పోస్టర్‌ను టీమ్ విడుదల చేసింది. చెస్ బోర్డుపై రక్తపు మరకలు, ఎర్ర గులాబీతో డిజైన్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రేమ, గౌరవం, రాజకీయం ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు అర్థమవుతోంది. కృష్ణచైతన్య దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మణిశర్మ మ్యూజిక్ డైరెక్టర్. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. హీరోయిన్, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఓ ప్రియా ప్రియా, చిన్నదాన నీకోసం (ఇష్క్), గుండెజారి గల్లంతయ్యిందే తదితర హిట్ పాటలను రాసిన కృష్ణ చైతన్య 'రౌడీ ఫెలో'తో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. తర్వాత 'ఛల్ మోహన్ రంగ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తెరకెక్కించారు. ఎప్పటినుంచో 'పవర్ పేట'పై చర్చ నడుస్తోంది. చైతన్య ముందుగా ఈ సినిమాని నితిన్‌తో తెరకెక్కిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో విశ్వక్‌సేన్ పేరు తెర పైకి వచ్చింది. దానిపైనా స్పష్టత రాకపోవడంతో.. సందీప్ కిషన్‌తో చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఎట్టకేలకు ఇప్పుడు అనౌన్స్‌మెంట్ వచ్చింది.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com